




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం

బాపట్ల

ఆదివారం | 31 ఆగస్టు 2025 | పేజీలు 8




# పోలీస్ వెల్ఫేర్ డే నిర్వహించిన ఎస్పీ తుషార్‌డూడి




సూర్య ప్రతినిధి బాపట్ల : పోలీస్ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాన్ని ఎస్పీ స్వయంగా నిర్వహిఒచారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా, బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో మరణించిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు, పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి వ్యక్తిగత సమస్యలు, ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు, ఇతర రాయితీల గురించి సమీక్షించారు. ఎస్పీ ప్రత్యేకంగా ప్రతి ఒక్కరితో మాట్లాడి, వారికి ప్రభుత్వం నుండి రావలసిన భద్రతా నిధులు, జీపీఎఫ్, ఎపిజీఎల్ఐ, గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్, లీవ్ ఎన్ క్యాష్మెంట్ నగదు వంటి పలు రాయితీలు సకాలంలో అందాయా లేదా అన్నది అడిగి తెలుసుకు న్నారు. కారుణ్య నియామక ప్రక్రియ, ఇంకా ప్రభుత్వం నుండి బకాయి ఉన్న అంశాల ప్రస్తుత స్థితిగతులను తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులకు, సర్వీసులో ఉండి మృతి చెందిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ. వి. శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ షేక్ మౌలుద్దీన్, డిపిఒలోని వివిధ విభాగాల సిబ్బంది, ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ ఉద్యోగులు, మరణించిన పోలీస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పాఠశాలకు దాతల బెంచీలు వితరణ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పెదపాలెం గ్రామానికి సంబంధించిన పాఠశాల పూర్వ విద్యార్థులు కొక్కిలిగడ్డ చలమయ్య,బుల్లెమ్మ కుమారులు కొక్కిలిగడ్డ పున్నారావు,రవీంద్ర బాబు ల సహకారంతో రెండు బెంచ్ లు రూ 20,000 లు మరియు పల్నాడు జిల్లా నరసరావుపేట సమీప గ్రామమైన మొలకలూరు గ్రామానికి చెందిన త్రివర్ణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొందుగుల వెంకటేశ్వరరావు సహకారంతో రెండు బెంచీలు రూ 20,000 లు అందించారు. మొత్తం రూ 40,000 లు విలువగల బెంచ్ లను ఇచ్చిన సందర్భంగా భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ1 పులి లాజర్,వెల్లటూరు క్లస్టర్ హెచ్ఎం అరుణ కుమారి,ఇరువురిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి జి ప్రసాద్,పాఠశాల చైర్మన్ పి పావని,పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొని వారిని సత్కరించడం జరిగింది.

## మండల కోఆప్షన్ సభ్యులు సువర్ణరాజు మృతి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండల కో-ఆప్షన్ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తల తోటి సువర్ణ రాజు(64)శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలున్నారు. ఇటీవల అనారోగ్య కారణాలతో భార్య మృతి చెందింది. గత మండల పరిషత్ ఎన్నికల్లో వేమూరు మండల పరిషత్ కు కో ఆప్షన్ సభ్యులుగా సువర్ణ రాజు నియమితులయ్యారు. తొలి నుంచి క్రియాశీల రాజకీయాల్లో చురుకుగా పాల్గొనే సువర్ణరాజు అనారోగ్య కారణాలతో మృతి చెందడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరుకూటి అశోక్ బాబు,ఎంపీపీ యెల్లమాటి మోహనరావు,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోగంటి లవకుమార్ పలువురు పార్టీ నాయకులు సువర్న రాజు మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. ఆదివారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.



## ఇంచార్జీ ఎంపిడివోగా మరియదాసు బాధ్యతలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో ఇంచార్జీ ఎంపీడీవోగా యం. మరియదాసు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇంచార్జీ ఎంపీడీవోగా యర్రగొండపాలెం ఎంపీడీవో బి.శ్రీనివాసరావు కొనసాగురు. ఇంచార్జీ ఎంపీడీవోగా ఆయన తొలగించి కార్యాలయం ఏఓగా పని చేస్తున్న యం.మరియదాసుకు పూర్తి స్థాయి ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా నియమిస్తూ జడ్పీ సీఈవో నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఆయన ఉత్తర్వుల మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ఇంచార్జీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మరియదాసును ఉపాధి హామీ ఎపివో పి.మోషే, ఉపాధి సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## కోటతిప్పలలో గణనాథుని ఊరేగింపు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోట తిప్పలలోని మాల పల్లెలో వినాయక నిమగ్న కార్యక్రమం వైభవంగా జరిగింది. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడు శుక్రవారం గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించి స్వామివారి నైవేద్యం పంచుతూ నిమజ్జన కార్యక్రమం జరిగింది. మండలంలోని పలు గ్రామాల్లో వైభవంగా ఆనంద ఉత్సవాల మధ్యన నిమగ్న కార్యక్రమం కులమత తారతమ్యం లేకుండా మండల ప్రజలు స్వామివారి నిమగ్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు



చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పిల్లల ఉజ్వల భవిష్యత్తు కు అంగన్వాడి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని చుండూరు సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి శకుంతల అన్నారు. శనివారం చుండూరు అంగన్వాడీ-2 కేంద్రంలో ఈసీసీఈడే కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ ప్రతి నెల ఒక రోజు అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని తల్లులను సమావేశపరిచి వారి పిల్లల యొక్క విద్య పౌష్టికాహార ప్రదర్శనలు, పిల్లల ఎత్తులు, బరువులు చూపిఒచడం జరుగుతుందన్నారు. పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లల వివరాలను వారి తల్లిదంఒడ్రులకు వివరించడం జరుగుతుం దన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కేంద్రాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. పిల్లల ఎత్తు బరువులు తీసి గుర్తించి ఏ వయసుకు ఎంత బరువు ఉండాలో తల్లిదండ్రులకు వివరించామ న్నారు. సమాఎశంలో పిల్లల చేత సంఖ్యాజ్ఞానం సృజనాత్మక అంశాలను సందర్శింపజేశారు. కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు రాజ్యలక్ష్మి,భాగ్యలక్ష్మి, సుజాత,తల్లులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు జూట్, కాటన్ బ్యాగులు వాడాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు జూట్, కాటన్ బ్యాగులు వాడాలని డాక్టర్ సిహెచ్ ఫణీంద్ర బాబు అన్నారు. డాక్టర్ చదలవాడ ఫణీంద్ర బాబు గృహలక్ష్మి కుమార్తె శృతిలయ ఓణీల వేడుకలో భాగంగా 1000 జ్యూట్ సంచులు ముద్రించి వచ్చిన బంధుమిత్రులందరికీ ప్రత్యేకంగా ఇవ్వడమైనది. చదలవాడ ఫణీంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కళ్ళు తమ వంతు బాధ్యతగా సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్స్ విడనాడి జూట్, కాటన్ బ్యాగులను వాడితేనే జీవరాశి కి మనుగడ ఉంటుందని, మీ మీ శుభకార్యాల లోను, దినచర్యలో భాగంగా కూడా ప్రతి ఒక్కరూ ఇదేవిధంగా జూట్, కాటన్ బ్యాగులను ఉపయోగించాలని అన్నారు. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి యోగ అధ్యాపకులు సిహెచ్ శేషారెడ్డి మాట్లాడుతూ ఎవరికి వాళ్లే మనది కాదులే అని ప్లాస్టిక్ కవర్స్ ఉపయోగిస్తే ప్లాస్టిక్ భూతం మానవాళిని కబళిస్తుందని శేషారెడ్డి అన్నాడు. కార్యక్రమంలో అడ్వకేట్ చదలవాడ గృహలక్ష్మి, అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు కావూరి రఘుచంద్, వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య), ఆర్కే ట్రావెల్స్ రామకృష్ణ, అద్దంకి లేవి ప్రసాద్, షేక్ మహమ్మద్ రఫీ, గోవాడ శ్రీకాంత్, చేబ్రోలు సుబ్బయ్య, షేక్ సుభాని, వేణు, మహేష్, రామకృష్ణ మొదలగు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు రూ.27 లక్షల ఆమోదం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పురపాలక సాధారణ సమావేశం శనివారం చైర్పర్సన్ ఎల్. ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగింది. 1.19 వార్డుల్లో మూడు అభివృద్ధి పనులకు గాను రూ.27 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. కాకానిపాలెం వద్ద రహదారి వెడల్పు సరిపడా లేనందున రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, రవాణా నిలుస్తుందన్న కారణంతో రహదారి విస్తరణ. చేపట్టాలని వార్డు ప్రజలు కోరారు. అమేరకు రూ. 20 లక్షలతో రహదారిని వెడల్పు చేయనున్నారు 19వ వార్డులో సిమెంటు రహదార్ల నిర్మాణానికి రూ. 7 లక్షల అంచనాలు తయారు చేశారు. మొత్తం అభివృద్ధి పనులను సభ్యులు ఆమోదించారు. అజెండాలో మొత్తం తొమ్మిది అంశాలు పొందు పరచగా సభ ప్రారంభమైన ఎనిమిది నిముషాల్లోనే ఆర్ఎస్ఐ అర్జునరావు చదివి వినిపించారు. మొత్తం అంశాలను ఆమోదించినట్లు చైర్ పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ ప్రకటించారు. సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 11:27 గంటలకు ప్రారంభం కావటం పట్ల తెదేపా ఆరోవార్డు కౌన్సిలర్ కంపా రజని ప్రశ్నించారు. విద్యుత్తు టవర్ల ఏర్పాటు కారణంగా మట్టికుప్పలు పేరుకుపోయాయని. వాటిని తొలగించాలని 16వ వార్డు కౌన్సిలర్ మేడం రమణ కోరారు.



## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**- వైకాపా ఇంచార్జి దద్దాల**

పామూరు, మేజర్‌న్యూస్: గణేష్ నవరాత్రి వేడుకల సందర్భంగా పామూరు పట్టణంలోని కన్యకా పరమేశ్వరి స్వామి దేవస్థానం వద్ద, డీవీపాలెం, బోడవాడలో ఏర్పాటు చేసిన గణనాథ మండపాలను వైకాపా పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డితో కలిసి కనిగిరి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం సందర్శించారు. ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరిపై విఘ్నేశ్వరుడి దివ్య కటాక్షాలు ఉండాలని సుఖ సంతోషాలతో సిరిసంపదలతో ప్రతి ఒక్కరూ సుభిక్షంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దద్దాల నారాయణ యాదవ్‌కు దుశ్శాలువతో ఘనసత్కారం చేశారు. ఈ కార్యక్రమాలలో వైకాపా పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డితో, మేజర్ పంచాయితీ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, కల్లూరి రామిరెడ్డి, షేక్ చాంద్ బాషా, గట్ల విజయభాస్కర్ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, కోడూరి రామ సుబ్బారెడ్డి, ముడియాల అనంతరెడ్డి, ఉడుముల మధుసూదన్ రెడ్డి, గోడి నారాయణరెడ్డి, మద్దెల హరీష్, మట్రి రాజు, రాచకొండ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీలో సత్తాచాటిన గొర్రెల కాపరి బిడ్డ



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని గంగాపాలెం పంచాయతీ పరిధిలోని అయ్యంబొట్లపల్లి గ్రామానికి చెందిన తోకల ఆవులయ్య, శంభమ్మల చిన్న కుమారుడు తోకల గంగయ్య ఇటీవల విడుదల చేసిన 2025 మెగా డియస్సీలో గుంటూరు జిల్లాలోయస్ జి టీ విభాగంలో 83.9 మార్కులు 102వ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. తోకల గంగయ్య 1998 జులై 9వ తేదీన యర్రగొండపాలెం మండలంలోని అయ్యంబొట్లపల్లిలో పేద గొర్రెలకాపరి కుటుంబంలో జన్మించారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అయ్యంబొట్లపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకున్నారు. 6వ తరగతి కొత్త గోళ్ళవిడిపి ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్తి చేశారు. ఆ తరువాత గుంటూరు జిల్లా బొల్లాపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదో తరగతి వరకు చదువుకున్నారు. ఇంటర్మీడియట్ మోడల్ స్కూల్‌లో పూర్తి చేశారు. ఆ తరువాత కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట మండలంలో ఉన్న చిల్లకల్లులో డాక్టర్ డి.యస్.కొఠారి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో టీటీసీ పూర్తి చేశారు. 2018 డియస్సీలో పోస్ట్ రాకపోయినా నిరాశ చెందక 2022 నుంచి అవనిగడ్డలో రూమ్ తీసుకుని కసి, పట్టుదలతో చదివి 2025 మెగా డియస్సీలో ఎస్‌జిటి ఉపాధ్యాయ పోస్టు సాధించటం ఆనందంగా ఉందని గంగయ్య తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి ప్రాధాన్యత





## కెజిబివి తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేసి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రమైన సిఎస్ పురం కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు సుమారు రూ.1.25కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులు ఎమ్మెల్యే ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక సరస్వతిదేవి విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులకు అవసరమైన ఇతర మౌళికవసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి విద్యాశాఖకు ప్రత్యేకదృష్టితో అధిక ప్రాధాన్యత ఇచ్చి అధిక నిధులు మంజూరు చేస్తూ విద్యారంగాన్ని దేశంలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నారని విద్యార్థినులు కష్టపడి చదివి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయిలో రాణించి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఎమ్మెల్యే సమస్యల గురించి అడగ్గా పలువురు తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య ఉన్నట్లు తెలుపగా వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కెజిబివి గదులు వంటశాలను పరిశీలించి విద్యార్థినులకు తయారుచేసిన భోజనం నాణ్యతగా లేకపోవడంతో వంట నిర్వాహకులను సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, జిసిడిఓ కె.హేమలత, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి,సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, పిడుగు బాబురావు, మాజీ ఎంపిపి టి.పి.అల్లూరయ్య, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇంద్ల వెంకటసత్యం, ఎంపిడిఓ బ్రహ్మయ్య, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య, ఎంఈఓలు జె.ప్రసాద రావు, ఆర్.కొండారెడ్డి, కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మా,చైర్మన్ తోటనందిని, నాయ కులు యస్.సి. మాలకొండయ్య, బొబ్బూరి రమేష్, మన్నేపల్లి కార్తీక్, బత్తుల వెంకటాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, జె.లక్ష్మీదేవి, పోకల మాల్యాద్రి, తోట చిన్నా, పి.మాధవప్రసాద్, ఆర్.వి.టి.వెంకటేశ్వర్లు, పావలి తిరపతయ్య, పి.సత్యం, చావా సుబ్బయ్య, పఠాన్ ఖాజా, సారె వెంకటసుబ్బయ్య, షేక్ రజాబ్, బి.పూర్ణ, కె.వెంకటకొండయ్య, రుసుంషాన్, మహబూబ్ బాషా, పలువురు అధికారులు, నాయకులు, కెజిబివి సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆకుపాటి నివాసం వద్ద విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు





పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి యువ నాయకుడు పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరునికి శనివారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆకుపాటి కుటుంబ సభ్యులు ప్రముఖులకు శాలువాలు కప్పి సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం పసుపులేటి వీరయ్య దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. వినాయక చవితి నాటి నుంచి ఆకుపాటి ఆధ్వర్యంలో విఘ్నేశ్వర మండపంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, డాన్స్ బేబీ డాన్స్ వంటి వినోదాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో విద్యుత్ శాఖ ఏడి కృష్ణారెడ్డి, ఎంఈఓ కోటిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరవిందరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, నొస్సం నాగేంద్ర చారి, పందిటి హరీష్, చుంచు కొండయ్య, అడుసుమల్లి నరసింహులు, మెంటా నరసింహారావు, డోలా శేషాద్రి, కొండిశెట్టి రమణయ్య, మన్నం రమణయ్య, యలమందుల రహీముల్లా, సొంబయ్య, మోదీనా మౌలాలి, గద్దె సుధాకర్, వాయినేని రాఘవ, ఆవుల నారాయణ, నీరుకట్టు రసూల్, సందాని, గుత్తి మహేష్, గుత్తి కొండయ్య, ఖాజా రంతుల్లా, గద్దె శేషు, మెడబలిమి వెంకట్రావు, షత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి




కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి మండలం డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.గోపీనాథ్ అధ్యక్షతన మండలంలోని వివోఏలకు వాలంటరీ టీచర్లకు ఉల్లాస్ – అక్షరాంధ్ర కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ డెవలప్ మెంట్ అధికారి రాధాకృష్ణ ట్రైనీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం హాజరైన వివోఏలను వాలంటరీ టీచర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి వయోజనులైన 15 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్యలో ఉన్నటువంటి మహిళలను పురుషులను అక్షరాస్యులుగా తయారు చేసి తయారు చేయాలి అని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి కూడా సామాజిక విషయాలైన ఆరోగ్యం పరిశుభ్రత బాల కార్మిక వ్యవస్థ మొదలగు విషయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రెండో విడత ఎంపిక చేసినటువంటి గ్రామాలైనటువంటి అనకర్లపూడి, నెన్నూరుపాడు, పెద్ద కండ్లగుంట, పెట్లూరు, కె.ఉప్పలపాడు గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంఈఓ సురేఖ మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమాలను గ్రామస్థాయిలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూళ్లలో నిర్వహించుకోవాలని సూచించారు. అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ సౌరెడ్డి మాట్లాడుతూ వయోజనులకు ఫంక్షనల్ లిటరసీ డిజిటల్ లిటరసీ ఆర్థిక అక్షరాస్యత మొదలగు మూడు విషయాలపై మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపియం వివోఏలందరికీ డిఆర్‌డిఏ వెలుగు శాఖలో అమలవుతున్న వివిధ కాంపోనెంట్లు అయిన సంస్థాగత నిర్మాణం బ్యాంకు లింకేజీ స్త్రీ నిధి ఉన్నతి రుణాలు జీవనోపాదులు మొదలగు విభాగాలపై సమీక్షించి లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది సూపర్వైజర్ విక్టోరియా రాణి మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించడంలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజియం మాధవరావు, సీసీలు డి.మల్లికార్జున, వి.కృష్ణారెడ్డి, సిహెచ్ గోవిందమ్మ, కె.రామాంజనేయులు, కేవీ రవణమ్మ, జి.కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోలవరంలో వినాయక నిమజ్జనం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలవరం గ్రామంలో శనివారం గణేష్ నిమజ్జ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వినాయకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళా తాళాలు బాణా సంచాలు కాలుస్తూ వినాయకుడిని ఘనంగా గ్రామ పుర వీధులలో ఊరేగింపు చేశారు. డీజే కళాకారుల నృత్యల నడుమ ఘనంగా వినాయకుడిని ఊరేగింపు చేశారు. యువత మహిళలు గులాములు తల్లుకుంటూ ఉత్సాహంగా నిమజ్జన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయక నిమజ్జం సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి చేయ దలచిన అభివృద్ధి పనులపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. దర్శి పురపాలక సంఘ పరిధిలో పురపాలక సంఘ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ నందు చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగినది. సదరు సమావేశాలకు కౌన్సిలర్లు, కో – ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశం నందు వార్డు నందు జరుగు అభివృధి పనుల గురించి, దర్శి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు మార్చురీ గది నిర్మాణం గురించి, దర్శి పురపాలక సంఘం పట్టణ పరిధిలోని అనధికార వాటర్ టాప్స్‌ను రెగ్యులర్ చేసుకొనుట గురించి చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయకుని ప్రత్యేక పూజలు



వేటపాలెం, మేజర్ న్యూస్: మండలంలోని పందిళ్లపల్లి గ్రామంలో పోతురాజు శిల వద్ద వినాయక చవితి పండుగ సందర్భంగా జరుగుతున్న శ్రీ వరసిద్ధి వినాయక 19వ వార్షికోత్సవంలో భాగంగా గణపతి నవ రాత్రులు నాల్గవ రోజు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు తిరుమల చిన శ్రీనివాసరావు రమాదేవి దంపతులు వీరి కుమారుడు గజేంద్రరావు తల్లి లక్ష్మీ సరస్వతి శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు స్వామి వారికి తీర్థప్రసాదాలు సమర్పించి అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గణపతి మందిరదాత తిరుమల శ్రీనివాసరావు, శాంతినికేతన్ మహిళా మండలి మాజీ అధ్యక్షురాలు గుమ్మడి సుశీల, అర్చకులు పొన్నూరు రామలింగేశ్వర శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## ఆంధ్ర అమెరికా అసోసియేషన్ బహుమతుల పంపిణీ



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామానికి చెందిన ఎన్నారై మోటుపల్లి హరిబాబు ఫౌండర్‌గా అమెరికాలో నిర్మించిన ఆంధ్ర అమెరికా అసోసియేషన్ జనవరి నెలలో సంక్రాంతి పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలైన వారికి బహుమతులను శనివారం గుంటూరులోని డీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్‌ఊట్ల నాగేశ్వరరావు హాజరై బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ కోఆర్డినేటర్ ఊట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను సంస్థ నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు.

# విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో విద్యార్థుల సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తూ అవసరమైన మౌళికవసతులు కల్పించి విద్యాభివృద్ధి లక్ష్యంగా టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో కదిరివెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల ఆవరణలో 2018వ సంవత్సరం అప్పటి టిడిపి ప్రభుత్వంలో సుమారు 2.00 కోట్ల రూపాయలతో నిర్మించిన కెజిబివి టైపు4 బాలికల వసతిగృహాన్ని శనివారం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి,స్థానిక నాయకులు పిడుగుబాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలికల వసతిగృహం గదులు వంటశాల ఇతర మౌళిక వసతులు ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు అధికారులు మాట్లాడుతూ గ్రామీణప్రాంతంలో విద్యార్థులకు ఉన్నతవిద్యను అందించాలని కదిరిబాబురావు విద్యాసంస్థలు ఇంటర్మీడియట్ ప్లస్ కళాశాలను మంజూరు చేయించి గత మూడు సంవత్సరాలుగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు వసతిగదులు,భోజనవసతి కల్పించడం గొప్ప విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవసరమైన అన్నివ సతులు విద్యార్థుల సంక్షేమానికి కృషిచేస్తూ కార్పొరేట్ పాఠశాలకన్నా మెరుగైన వసతులు కల్పించి విద్యారంగ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. విద్యాపరంగా వసతుల పరంగా సమస్యలను తమదృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈసందర్భంగా బాలికలకు వసతిగృహం ప్రారంభించి అవకాశం కల్పించినందుకు జిసిడిఓ హేమలతను విద్యార్థినులు ఎమ్మెల్యే ఉగ్ర అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, జిసిడిఓ కె.హేమలత, పిడుగు బాబురావు, మాజీ ఎంపిపి టి.పి.అల్లూరయ్య, ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, మండల పిఏసి యస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బి.ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకులు యన్.సి.మాల కొండయ్య, బొబ్బూరి రమేష్, అమడసాని బాలకేశవరెడ్డి, బోయళ్ల తిరుపతిరెడ్డి, షేక్ బుజ్జి(సర్పంచ్)సయ్యద్ దౌలత్ బాషా(మాజీసర్పంచ్) పి.నారాయణరావు, జి.వెంకటేశ్వర్లు(ఎంపిటిసి), షేక్ రజాబ్, అధికారులు, పాఠశాల సిబ్బంది, పలువురు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



## గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే

గిద్దలూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని శర్మ వీధి జువ్విళ్ళ భావి గణేష్ ఆలయ ప్రాంగణంలో కుమరాంకట్ట సెంటర్లో జరిగిన వినాయక చవితి వేడుకల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అన్నదానంలో ఎమ్మెల్యే ముత్తుమల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 10వ వార్డ్ జువిళ్ళబావి వినాయక విగ్రహం వద్ద గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానము చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పల్లె పుల్లారెడ్డి, శేషావలి, కౌన్సిలర్ లోకు రమేష్, బిళ్ళ రమేష్, శేఖర్, మండ్ల శీను, శివ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంకాళమ్మ తల్లి కొలుపుల్లో అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ 9వ వార్డ్ హరిజనవాడ నందు శ్రీశ్రీశ్రీ వీర్ల అంకాళమ్మ తల్లి కొలుపుల కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో గిద్దలూరు మాజి ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైస్సా ర్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితే సీఎం చంద్రబాబు లక్ష్యం



మార్టూరు, మేజర్‌న్యూస్: మహిళా సాధికారితే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. 2004లోనే సీఎం చంద్రబాబు చదువుకునే ఆడబిడ్డల కోసం ఉచితంగా సైకిల్స్ అందించారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. మా అమ్మగారు పట్టుదలతో నన్ను చదివించారని ఆమె ప్రోత్సాహంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రతి నెల రాజకీయాలకతీతంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను పొగాకు కంపెనీలు మోసం చేశాయని, ప్రభుత్వాన్ని ఒపించి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐటిసి కంపెనీ మాత్రం రైతులకు హామీ ఇచ్చిన ప్రకారం చెప్పిన రేటుకు కొనుగోలు చేస్తున్నారని రైతాంగ పక్షాన ఐటీసీ కంపెనీ ధన్యవాదాలు తెలిపారు. ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలు చేసుకొని ఎదగాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానం అన్నారు. మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన నా తెలుగు కుటుంబంలో భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని గుర్తు చేశారు. మొత్తం 100 శాతం ఉన్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా ప్రయాణం సాగించవచ్చునన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను చూపిస్తే చాలు ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942కోట్ల రూపాయల భారం పడుతుంది. ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలోని రామదూత స్వామి ఆశ్రమ ప్రాంగణంలో రాష్ట్ర 10వ సబ్ జూనియర్ బాలబాలికల 11వ సీనియర్ స్త్రీ, పురుషుల అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు కందుకూరు నియోజకవర్గం శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. నిర్వాహకులు, క్రీడాకారులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ క్రీడల పట్ల కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. అంతర్ జిల్లాల క్రీడా పోటీల నిర్వహణ అభినందనీయమని, క్రీడాకారులు క్రీడల్లో రాణించాలని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరిం చాలనీ, చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో కీలకమని గుర్తుచే శారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్, హనుమంతరావు చౌదరి, గుడ్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పొట్టేళ్ల మురళి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా అద్దంకి వాసికి అవకాశం



అద్దంకి మేజర్ న్యూస్. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా అద్దంకి పట్టణానికి చెందిన చిన్ని శ్రీనివాసరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మొత్తం 14 మంది డైరెక్టర్లతో కూడిన కమిటీని శనివారం ప్రకటించారు. అద్దంకి పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్ గా, పట్టణ తెదేపా అధ్యక్షుడిగా పనిచేసిన చిన్ని శ్రీనివాసరావుకు డైరెక్టర్గా పదవి దక్కింది. ఆ మేరకు కూటమి నేతలు శ్రీనివాసరావును అభినందించారు.

## సెప్టెంబర్ 3న సూపర్ సిక్స్-సూపర్ హిట్ సదస్సు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన స్త్రీ శక్తి పథకం అమలుతో సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ హిట్ అయ్యాయని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల సమైక్య అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెప్టెంబర్ నెల మూడో తేదీన నియోజకవర్గ కేంద్రం వేమూరులో స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ జరుగుతుందన్నారు.అందుకుగాను నియోజకవర్గంలోని మండలాల నుంచి డ్వాక్రా మహిళలను తీసుకువచ్చి సదస్సును విజయవంతం చేయాలని మండల సమైక్య అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు.పథకాలు ఎక్కువగా మహిళలకు అందించే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల హామీల్లో లేని పథకాలను కూడా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు,మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి మాట్లాడుతూ వికలాంగ పెన్షన్ల తొలగింపు విషయంలో కొందరు ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వికలాంగులైన అర్హులందరికీ పెన్షన్ అందిస్తారన్నారు.ఈ సందర్భంగా మూడున జరిగే విజయోత్సవ సదస్సుపై ఎమ్మెల్యే చర్చించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయ బాబు,మైనేని మురళీకృష్ణ,గాజుల వెంకటసుబ్బయ్య, వేమూరు,పెరవలి, భట్టిప్రోలు సొసైటీల అధ్యక్షులు వూసా రాజేష్,ఉక్కుర్తి నాగేశ్వరరావు (నాగయ్య),పరుచూరి రమేష్, వ్యవసాయ శాఖ అధికారులు,ఐదు మండలాల ఏపీఎంలు, సీసీలు, మహిళా సమైక్య ప్రతినిధులు పాల్గొన్నారు.







# మహిళా సాధికారితే సీఎం చంద్రబాబు లక్ష్యం

## ఏడాదిలోనే మహిళలకు అద్భుత పథకాలు - బాబు సూపర్ సిక్స్‌తో మహిళల అభ్యున్నతి

## రూ.11.25 కోట్ల డ్వాక్రా రుణాల అందజేత - స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: మహిళా సాధికారితే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంలో ముందుండే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు. 2004లోనే సీఎం చంద్రబాబు చదువుకునే ఆడబిడ్డల కోసం ఉచితంగా సైకిల్స్ అందించారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. మా అమ్మగారు పట్టుదలతో నన్ను చదివించారని ఆమె ప్రోత్సాహంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేస్తారని నమ్మిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.

ప్రతి నెల రాజకీయాలకతీతంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులను పొగాకు కంపెనీలు మోసం చేశాయని, ప్రభుత్వాన్ని ఒపించి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఐటిసి కంపెనీ మాత్రం రైతులకు హామీ ఇచ్చిన ప్రకారం చెప్పిన రేటుకు కొనుగోలు చేస్తున్నారని రైతాంగ పక్షాన ఐటీసీ కంపెనీ ధన్యవాదాలు తెలిపారు. ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలు చేసుకొని ఎదగాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానం అన్నారు. మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన నా తెలుగు కుటుంబంలో భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలు, యువత, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని గుర్తు చేశారు. మొత్తం 100 శాతం ఉన్న ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా ప్రయాణం సాగించవచ్చునన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను చూపిస్తే చాలు ఉచితంగా ప్రయాణించవచ్చునని తెలిపారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.162 కోట్ల చొప్పున ఏడాదికి రూ.1,942కోట్ల రూపాయల భారం పడుతుంది. ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు.

తల్లికి వందనం: బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా నిలిచిన పథకం తల్లికి వందనం, పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలనే ఆలోచనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా కల్పించారన్నారు. తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకు అండగా నిలిచారన్నారు.

దీపం 2: దీపం పథకం ద్వారా మహిళలకు వంటింటి కష్టాలను దూరం చేసిందే టీడీపీ ప్రభుత్వం అన్నారు. నేడు దీపం 2 ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా అందజేయడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గిందన్నారు.

ఆడబిడ్డ నిధి: పీ4కు అనుసంధానం చేసిన ఆడబిడ్డ నిధి పథకంతో పేద కుటుంబాల్లో ఉన్న మహిళలకు ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే సొంతంగా వ్యాపారాలు, స్వయం ఉపాధికి వెసులుబాటు కల్పించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. స్త్రీ నిధి రుణాలను రూ.3.50 లక్షల నుంచి రూ.5 లక్షలకు, వడ్డీ రాయితీని రూ.3లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచారన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిద్దడమే లక్ష్యంగా ఎంఎస్ఎంఈ పార్కులను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.

గతంలో ఎన్నడు లేని విధంగా అంగన్ వాడీ కార్యకర్తలకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు అందజేస్తోందన్నారు. సమైక్య మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీల ద్వారా రూ.3 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు రుణాలు అందజేస్తోందనీ అందులో రూ.10 లక్షల వరకు వడ్డీ రాయితీ కల్పిస్తుందన్నారు. మహిళా సాధికారతకకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తూనే బాలికల విద్యకు అత్యధిక నిధులు కేటాయించి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జరుగుల సంధ్య, జయమ్మ ,మహిళా అధ్యక్షులు బత్తుల కృష్ణవేణి, ఉప్పుటూరు రమాదేవి, కర్రీ నాగేంద్రమ్మ, శారద, వనజ, పద్మావతి, రావిపాటి సంధ్య ,జంపని రాధా, శాంతి, మాధవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తొలుత రూ.11.25 కోట్ల డ్వాక్రా రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు.







# ఒంగోలులో రావి చెట్టు పునఃప్రతిష్ట, శాంతి హెూమం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలోని ముంగమూరు రోడ్డులో తొలగించిన రావి చెట్టును సమీపంలోని గాంధీ పార్కులో పున ప్రతిష్ట చేశారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు పున ప్రతిష్ట, శాంతి హెూమం కార్యక్రమాలు జరిగాయి. ప్రముఖ వేద పండితుడు మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో శాంతి హెూమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి శాండిల్య పర్యవేక్షించారు. రావి చెట్టు పున ప్రతిష్ట, శాంతి హెూమంలో ఒంగోలు నగరపాలకసంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, రావిచెట్టు పరిధిలోని వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోడ్ల విస్తరణలో భాగంగా ముంగమూరు రోడ్డులో రావిచెట్టు తొలగించడం జరిగిందని, దానిని సమీపంలోని గాంధీపార్కులో పున ప్రతిష్ట చేసినట్లు వివరించారు. ఈ రావిచెట్టు తొలగింపు విషయం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావుకు తెలియదన్నారు. తాను ఒక హిందువును అని, హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరించనని స్పష్టం చేశారు. మంగమూరు రోడ్డు ప్రాంత పరిధిలో వివాహాలు వంటి శుభకార్యాలు జరుపుకునే సమయంలో గాంధీ పార్కులో పున ప్రతిష్ట చేసిన రావిచెట్టు వద్ద పూర్తిస్థాయి వసతులు కల్పించనున్నట్లు కమిషనర్ వివరించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలాన్ని వివాదాల్లోకి లాగడం సరికాదు

### మార్కాపురం జిల్లాలో కలపాలని వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు

### వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయవద్దు

### మీడియాతో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలాన్ని వివాదాల్లోకి లాగడం మంచిదికాదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శ్రీశైలం ఆలయాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని మీడియాలో వస్తున్న ప్రచారాలపై మంత్రి స్వామి స్పందించారు. ఈ సందర్భంగా శనివారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కొంతమంది రెండు జిల్లాల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి పశ్చిమ ప్రాంతాలను మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుకు ప్రతిపాదించాం. శ్రీశైలాన్ని మార్కాపురంలో కలపాలన్న ప్రతిపాదనలేదు. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు సంబంధించి వస్తున్న ప్రతిపాదనలపై మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుంది. ఈ అంశంపై రెండు జిల్లాల ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఈ అంశంపై ఎవరూ మీడియాలో దుష్ప్రచారం చేయొద్దని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## లాటరీ పద్ధతిలో బార్‌లు కేటాయింపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గీతకులాల వారికి సంబంధించి బార్లును డ్రా ఆఫ్ లాట్స్ విధానము ద్వారా కేటాయించారు. జిల్లా డిఆర్ధీ సమక్షంలో డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఎక్సైజ్ సూపర్డెంట్ ఒంగోలు ఆధ్వర్యంలో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 11 బార్లకు గాను 48 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. మార్కాపురం మున్సిపాలిటీ నందు 2 బార్లకు 8 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. చీమకుర్తి మున్సిపాలిటీ 1 బారుకు 6 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. పొదిలి మున్సిపాలిటీ 1 బారుకు 4 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. దర్శి మున్సిపాలిటీ 1 బారుకు 4 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. కనిగిరి మున్సిపాలిటీ 1 బారుకు 04 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ 1 బారుకు 4 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. గీతకులాల వారికి సంబందించి 3 బార్లు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 1 బారుకు -6 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. మార్కాపురం మున్సిపాలిటీ-2. బార్లకు 8 మంది సభ్యులు లాటరీలో పాల్గొన్నారు. ఒపెన్ కేటగిరీలొ 18 బార్లుకు డ్రా ఆఫ్ లాట్స్ తీసి కేటాయించారు. గీతకులాల వారికి సంబందించి 3 బార్లు-3 దరఖాస్తు దారులకును డ్రా ఆఫ్ లాట్స్ తీసి కేటాయించారు. మొత్తం 21 బార్లకు డ్రా ఆఫ్ లాట్స్ ప్రక్రియ పూర్తి అయ్యింది.

## ఎమ్మెల్యే, ఏఎంసి చైర్మన్ సతీమణులను సన్మానించిన ఏఎంసి చైర్మన్ ఇమాంస



పొదిలి, మేజర్‌న్యూస్:మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి, మార్కాపురం ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి సతీమణి లను శనివారం తన నివాసంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్ దంపతులు శాలువాలు కప్పి ,మెమొంటోలు అందించి సత్కరించారు.కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ షేక్ షహనాజ్ బేగం, మహిళా నాయకులు షేక్ మెహరున్నిసా బేగం, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలి

### డాక్టర్ విజయ రాఘవరావు ఆసుపత్రికి ఫ్రీజర్ బహుకరణ – అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్





ఒంగోలు, మేజర్‌న్యూస్: జీజీహెచ్ అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. ప్రముఖ వైద్యులు డా. విజయ రాఘవరావు ఆసుపత్రికి ఫ్రీజర్‌ను బహుకరించారు. ఎమ్మెల్యే దామచర్ల చేతుల మీదగా ఆసుపత్రికి ఫ్రీజర్‌ను అందజేశారు. ఈసందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి ఫ్రీజర్ బహుకరించిన ప్రముఖ వైద్యులు విజయ రాఘవ రావుని అభినందించారు. జిజిహెచ్ లో సౌకర్యాల కల్పనకు పూనుకోవడం అభినంద నీయమన్నారు. ఈ చొరవ మరింత మందికి ప్రేరణ కలిగిస్తుందన్నారు. హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు మందుల నిల్వ కోసం ఫ్రీజర్‌ను ఉపయోగించడం కోసం ఇస్తున్నట్టు విజయ రాఘవరావు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ రావు మాట్లాడుతూ ఇప్పటికే పలు సందర్భాలలో జిజిహెచ్‌కు అవసరమైన స్ట్రెచర్లు, వీల్‌చైర్స్ అందించామని త్వరలో పేషంట్లు కోసం పెద్ద సంఖ్యలో బల్లలు సమకూరుస్తామని తెలిపారు. జిజిహెచ్‌లో సౌకర్యాల కల్పనకు దాతలు ముందుకురావాలని అయన కోరారు. జిజిహెచ్ అభివృద్ధి కమిటీ పునఃనిర్మాణం త్వరలో జరుగుతుందని, ఈ మేరకు నూతన సభ్యుల పేర్లను ప్రతిపాదించామన్నారు. త్వరలో జిజిహెచ్ హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నివహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపరెంటెండెంట్ డా. తిరుపతి రెడ్డి, సిఎస్ఎంఆర్‌వో డా. మాధవీలత, డిప్యూటీ ఆర్ఎంవో డా. చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.





# మంగమూరు రోడ్డులో రావిచెట్టు తొలగింపు

**విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం, ఆందోళన**

**హుటాహుటిన అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

**భక్తులకు అందుబాటులో ఉండేలా పార్కులో నాటిన రావిచెట్టు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని మంగమూరు రోడ్డులో అడ్డంగా ఉన్న రావి చెట్టును మున్సిపాల్ సిబ్బంది తొలగించారు. దీంతో విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఆందోళనకు దిగారు. రావి చెట్టును పవిత్రంగా భావిస్తున్న తరుణంలో పెకిలించడంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ హుటాహుటీనా ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం వారితో మాట్లాడారు. తెలియక పొరబాటు జరిగిన మాట వాస్తవం దయచేసి, హిందువులకు ఇబ్బంది లేకుండా ఈ రావి చెట్టును పార్క్‌లో తిరిగి నాటేలా చర్యలు తీసకుంటామని హామీ ఇచ్చారు. అందరకీ అందుబాటులో ఉండేలా గేట్ ఏర్పాటు చేసి మీకు అందరకీ ఉపయోగపడేలా ఏర్పాట్లు చెస్తానని వారిని శాంతిపరిచారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్యకు పూజలు

**నగరంలో పలు ప్రాంతాల్లోని గణనాథులన్నీ దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల**







ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ శనివారం నగరంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో కొలువై ఉన్న బొజ్జ గణపయ్యను దర్శించుకున్నారు. విశేష పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం విగ్రహ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా ఒంగోలు 15వ డివిజన్ అన్నవరప్పాడు 4వలైన్‌లోని శ్రీలక్ష్మి విజయగణపతి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలోని గణపయ్యకు ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు ముందు పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. మహిళా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నగరంలోని 11వ డివిజన్ సత్రంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 49వ డివిజన్ కర్నూల్ రోడ్డు గాయత్రి కాంప్లెక్స్ నందు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కొలువై ఉన్న గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ నుండి 46వ డివిజన్ రత్నం డైమండ్ టవర్స్‌లో 38వ డివిజన్ సమతా నగర్‌లో 50వ డివిజన్ వెంకటేశ్వర కాలనీ రామాలయం దగ్గర 19వ డివిజన్ హౌసింగ్ బోర్డు పార్క్ వద్ద ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యకు ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేక పూజలు చేశారు. దామచర్ల వెంట పార్టీ నాయకులు, డివిజన్ నేతలు ఉన్నారు.

# వెంకటేశ్వర్లుకు రాష్ట్ర ఉత్తమ గురుబ్రహ్మ పురస్కార్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బాలికల పాఠశాలలో పనిచేస్తున్న సవారి వెంకటేశ్వర్లుకు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటంతో రాష్ట్ర ఉత్తమ గురుబ్రహ్మ పురస్కార్‌ను ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణరెడ్డి చేతుల మీదుగా బాలికల ఉన్నత పాఠశాల నందు అందించారు. గత 32 సంవత్సరాలుగా నిరంతరం ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందించినందుకు ఆయనకి రాష్ట్ర ఉత్తమ గురుబ్రహ్మ పురస్కార్‌ను అందించామని బియస్ నారాయణరెడ్డి తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గిద్దలూరు ప్రాంతంలో ఆంగ్లేయుల మీద యుద్ధం చేసి హెూరాహెూరీగా పోరాడినటువంటి సంఘటనలు మాటలకు అందనివి చాలా చాలా ఉన్నాయి. అవార్డు గ్రహీత సవారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫోటోతో నాకు రాష్ట్ర ఉత్తమ గురుబ్రహ్మ పురస్కార్ అందుకోవడం చాలా సంతోషంగా ఉంది స్వాతంత్ర్య సమరయోధుడు నరసింహారెడ్డి పేరుమీద పురస్కార్ అందించిన బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకుని కి నా తరఫున ఉపాధ్యాయ బృందం తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లంకపల్లి సగీర్, వేణుగోపాల్ రెడ్డి, షేక్ సుభాని, షేక్ నూర్ బాషా పాల్గొన్నారు.



## ఏజిపిగా నియమితులైన 'బత్తుల'కు అభినందనలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకి రాష్ట్ర ప్రభుత్వం గొట్టిపాటి రవికుమార్ సిఫారసు మేరకు బత్తుల రామకోటయ్య ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రామకోటయ్య ను అద్దంకి మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మరియు ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర లీగల్ ఇంచార్జ షేక్ అబ్దుల్ జబ్బర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల పట్టణ నాయకులు ఐ టీడీపీ నాయకులు షేక్ కరీముల్లా, 19వ వార్డు ఇన్చార్జి షేక్ మొహిద్దిన్, ముస్లిం మైనార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రసూల్, పట్టణ సీనియర్ నాయకులు షేక్ మస్తాన్ సాహెబ్ డీలర్ 30 మంది నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్ర మాన్ని పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా షేక్ అబ్దుల్ జబ్బర్ మాట్లాడుతూ రామకోటయ్య పదవి రావడానికి సహకరించిన గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## వినాయక పూజలో సిఐ, ఎస్ఐ

దర్శి, మేజర్‌న్యూస్: వినాయక పూజా కార్యక్రమంలో దరిశి సీఐ వై.రామారావు ఎస్సై ఎం.మురళి పాల్గొని పూజలు నిర్వహించారు. పొదిలి రోడ్లో కాకతీయ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద సీఐ రామారావు ఎస్సై మురళి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విఘ్నేశ్వరుని దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు సిఐ తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రతి ఒక్కరూ పోలీస్ వారి సలహాలను సూచనలను పాటించాలని సిఐ కోరారు. అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. వినాయక మండపం నిర్వాహ కమిటీ సభ్యులు సిఐ రామారావును ఎస్సై మురళిని ఘనంగా సన్మానించారు.



# ప్రజల మనిషి పరిటాల రవీంద్ర





రేపల్లె, మేజర్‌న్యూస్: పరిటాల రవీంద్ర ప్రజల మనిషి అని పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్ అన్నారు శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతి వేడుకలను మండల పరిధిలోని నెల్లూరు పాలెం లో ఘనంగా నిర్వహించారు ముందుగా పరిటాల విగ్రహానికి ధరణి కుమార్ పాలాభిషేకం చేసి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధరణి కుమార్ మాట్లాడుతూ పెనుగొండ నియోజక వర్గంలో అనేక భూ పోరాటాలు చేసి కార్మికులకు కర్షకులకు అండగా నిలబడిన ధీరుడని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయ కులుగా నిరంతరం తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. పరిటాల రవీంద్ర ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిటాల యవసేన నాయకులు ముత్తవరపు తేజ్ కుమార్, సురేష్, పాపారావు, నాగేంద్ర, పవన్ , కోగంటి రవితేజ, పృథ్వి వేమూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తిని కుటుంబానికి చేర్చిన అధికారులు



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం మోర్తోట గ్రామానికి చెందిన డొక్కు చిన్న వీరయ్య 45 సంవత్సరాల వయసు గల వీరయ్య గొర్రెల మేపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. కృష్ణా నదికి వరద ప్రవాహం ఎక్కువ అవడంతో కృష్ణానది మధ్య లంకలో గొర్రెలు ఉండడంతో వాటిని రక్షించేందుకు తెప్ప వేసుకుని లంకకు చేరే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకున్నాడు. అయితే వరద ప్రవాహం ఎక్కువ అవ్వడంతో తెప్ప మునిగిపోగా శివయ్య తన పాద రక్షకములు ఉపయోగించుకొని ఈత వెయ్యకుండా ప్రవాహానికి అనుకూలంగా వెళుతూ నాగాయ లంక పాయ వైపు ప్రయాణం చేస్తూ వెలిచేటి దిబ్బ దగ్గరకు రాగానే దగ్గరలో ముళ్ళ చెట్లు కనపడడంతో ఊపిరి పీల్చుకుని ముళ్ళ చెట్ల సహాయంతో పంప్ హౌస్ దగ్గరకు చేరి రాత్రి నిద్రపోయి మరుసటి రోజున ఒక్క పాద రక్షకముతో ప్రవాహానికి అనుకూలంగా ప్రయాణం చేస్తూ లంకెవాని దిబ్బ వద్దకు చేరుకున్నారు. అయితే కుటుంబ సభ్యులు గొర్రెల కాయటానికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జున రావులకు సమాచారం అందించగా వెంటనే స్పందించిన అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేయగా శివయ్య లంకెవాని దిబ్బ గ్రామంలో ఉన్నారని స్థానికులు చెప్పిన సమాచారం మేరకు అతనిని తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో గ్రామ సర్పంచ్ కృష్ణ కుమారి శ్రీనివాసరావు ఆర్ఐ రాంబాబు రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ఏబిసి హైస్కూలులో గణేష్ నిమజ్జనం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో ఎబీసీ హైస్కూల్లో చిన్నారులు ఏర్పాటు చేసుకున్న గణనాథునికి మూడు రోజులు ప్రత్యేక పూజల అనంతరం ఉత్సాహంగా గంగ ఒడికి చేర్చారు. ఎబీసీ హైస్కూల్ కరస్పాండెంట్ టి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర రావు, డైరెక్టర్ కాలేషాబాబులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా విద్యార్థులు భక్తి భావంతో పెరిగితే సమాజం పట్ల మరింత బాధ్యత ఉంటుందని అన్నారు. ప్రత్యేక పూజల అనంతరం చిన్నారులు కోలాటం చేస్తూ కేరింతలు కొడుతూ స్వామి వారిని గంగ ఒడికి చేర్చారు.



## భట్టిప్రోలు మండలంలో విఘ్నేశ్వర విగ్రహాల నిమజ్జనం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల పరిధిలో గత నాలుగు రోజులుగా భక్తుల చే పూజలందుకున్న వినాయక విగ్రహాలను శనివారం పలు గ్రామాలలోని భక్తులు స్వామివారి విగ్రహాలను నిమజ్జనం గావించారు. మధ్యాహ్నం నుంచి విగ్రహాలను ప్రత్యేక వాహనాలపై ప్రతిష్టించి మేళ తాళాలతో డిజె సౌండ్లతో,టపాసులు పేలుస్తూ,కర్రసాము చేస్తూ,రంగులు జల్లుకుంటూ స్వామివార్లను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం దగ్గరలోనున్న వెల్లటూరు ఛానల్ లో స్వామివార్ల ప్రతిమలను నిమజ్జనం గావించారు.అద్దేపల్లి(ఆదియ్య చెరువు)శ్రీరామ మందిరం వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో పూజలు చేసిన విగ్నేశ్వరుని విగ్రహాన్ని అద్దేపల్లి భట్టిప్రోలు గ్రామాలలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం గావించారు.ఈ కార్యక్రమంలో కుందేటి రమేష్,డొక్కు నాగభూషణం,మాగంటి శివాజీ,జొన్న లగడ్డ శేషు,కుందేటి తాండవ కృష్ణ తదితర యాదవ సంఘం యువత,పెద్దలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సమాజంలో పేదవారికి సహాయం అందించే విధంగా కృషి చేయాలని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ చైర్మన్ మాదాల మోహన్ లాల్ సక్సేన, రోటరీ క్లబ్ అధ్యక్షులు జిఎస్ శ్రీనివాసరావు కోరారు. శనివారం వినాయక చవితి పండుగ వేడుకలను పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె రూరల్ వారి ఆధ్వర్యంలో ముక్కామల క్లాత్ షోరూం వారి వితరణతో నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సక్సేనా మాట్లాడుతూ సమాజంలో పేదవారు కూడా జీవనం కొనసాగించడానికి కొంతమేర స్థిరప డిన వారు ఆదుకోవడం ద్వారా వారి కూడా సమాజంలో ఎదగడానికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎదుటి వ్యక్తికి సహాయం చేస్తే ఆ పుణ్యం వారి కుటుంబ సభ్యులకు అందుతుందని ప్రతి దేవుని పూజించే వారు విశ్వసిస్తారు కనుక ఎదుటి వ్యక్తికి సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు. అనంతరం ముక్కామల షోరూం బ్రదర్స్ విటల్, శ్రీనివాసరావులను రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె రూరల్ ప్రతినిధులు అభినందించారు. క్లబ్ కార్యదర్శి ఆర్కే రామకృష్ణ, వేపూరి సాయప్రావ్, బాపారావు, కే నాగమల్లేశ్వరరావు, బుచ్చిరావు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనోత్సవంలో సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో జరిగిన గణేష్ నిమజ్జన మహెూత్సవంలో గ్రామానికి చెందిన మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముందుగా గణపతికి వెంకటరెడ్డి గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డువేలంపాట నిర్వహించారు. వేలంపాటలో లడ్డును మండల వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి కుటుంబసభ్యులు దక్కించుకున్నారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేసిన ట్రాక్టరుమీద గణపతిని నెలకొల్పి మేళతాళాలు బాణసంచా కాల్చుతూ ఊరేగింపుగా స్థానిక డొక్కలవాగు వరకు తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కోలాహలంగా సందడి నెలకొన్నది.

## ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

**-రూ.2,03,670లు నగదు స్వాధీనం**

టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రజర్ల గ్రామ శివారులో శుక్రవారం రాత్రి పేకాట శిబిరం పోలీసులు దాడి చేసి ఏడు మంది పేకాటరాయళ్లను రూ.2,03,670లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ పర్యవేక్షణలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్ పేకాట రాయుళ్లును పట్టుకున్నట్టు తెలిపారు. తూర్పు నాయుడుపాలెం గ్రామానికి చెందిన అనిల్‌తోపాటు 6 మంది పేకాట రాయుళ్లును పట్టుకొని వారి వద్ద నుండి రూ.2,03,670లు నగదుతో పాటు 7 సెల్ ఫోన్లు 6 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.


సూర్య
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో, అభ్యుదయ భావాలతో,
దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధివైపు
అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి
నేటిదినపత్రిక సూర్య తెలుగు దినపత్రిక
19వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి
శుభాభినందనలు...
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
పోతిరెడ్డి తిరుపతిరెడ్డి
టి.డి.పి. సీనియర్ నాయకులు, కనిగిరి నియోజకవర్గం
రియల్ ఎస్టేట్
పోతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి


సూర్య
19వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నిజాలు నిర్భయంగా రాస్తూ.... ప్రజాపక్షంగా పోరాటం చేస్తున్న...
"నేటి దినపత్రిక సూర్య" 19వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు,
జర్నలిస్టు మిత్రులకు మా హార్థిక శుభాకాంక్షలు
19 YEARS ANNIVERSARY
గంగసాని లక్ష్మి
యం.పి.పి., పామూరు
గంగసాని హుస్సేన్‌రెడ్డి
వై.యస్.ఆర్.సి.పి. మండల అధ్యక్షులు
పామూరు (మం), ప్రకాశం జిల్లా

# చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం

బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: మెగా డీఎస్సీ విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి బాపట్ల టిఎన్ ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు మువ్వ శరత్ చంద్ర ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో శనివారం బాపట్ల టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు చంద్రబాబు లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శరత్ చంద్ర మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా సీఎం చంద్రబాబు విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో దిగ్విజయంగా మెగా డీఎస్సీ నిర్వహించి



యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్ గా మార్చారని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయన్నారు. చంద్రబాబు వల్లే సాధ్యమైంది అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో గతంలో నేడు ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్డీఏ ప్రభుత్వం కల్పించిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే ఆంధ్రప్రదేశ్లో కార్పొరేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయన్నారు. బాపట్ల పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ సెక్రటరీ పి గోపి, పునీత్, తుమాటి రత్నపాల్, అత్తుల కిషోర్, ఎడ్లూరి విశాల్, జైపాల్, బండి వంశీ కృష్ణ, మానం వంశీకృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగవరం గ్రామానికి రోడ్డు వేయాలని వినతి

పుల్లలచెరువు, మేజర్న్యూస్: గంగవరం గ్రామం రోడ్డు కొరకు జై భీమ్ యర్రగొండపాలెం పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ దర్శి వెంకటేశ్వర్లు ఎంపీడీవో ని కలిసి శనివారం వినతి పత్రం అందజేయడం జరిగింది. గంగవరం గ్రామం ఏర్పడిన రోజు నుంచి ఇప్పటివరకు ఎన్నో రాజకీయ పార్టీలు వస్తున్నాయి, పోతున్నాయి కానీ గంగవరం గ్రామానికి రోడ్డు వేయకపోవడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. గ్రామ ప్రజలు ఇప్పుడున్న రోడ్డు వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోడ్డులో ఎన్నో వాహనాలు యాక్సిడెంట్లు అయి జారి కింద పడ్డారని ఆయన అన్నారు. వర్షం వలన రోడ్డు గుంతలగా ఉండి రోడ్డుపై నీరు నిలవడంతో ప్రయాణికులకు రాక పోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని కూటమి ప్రభుత్వం, అధికారులు దీనిపై చర్య తీసుకుని గ్రామానికి రోడ్డు కల్పించాలని ఆయన కోరారు.



## అనారోగ్యాలతో బాధపడుతున్న బాధితులకు ఆర్థిక సాయం

వేటపాలెం, మేజర్న్యూస్: మండలంలోని పందిళ్ళపల్లి గ్రామస్తులు అనారోగ్యంతో బాధపడుతున్న ముంగర అయ్యప్పకు వైద్య సదుపాయం నిమిత్తం రూ.1,50,000లు ఎల్ఓసి ద్వారా సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేయించిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.





## పౌరహక్కుల దినోత్సవం

తర్లుపాడు, మేజర్న్యూస్: మండలంలోని సురేపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని తహసీల్దార్ కె కె కిషోర్ కుమార్, ఎంపీడీఓ బి.చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పౌర హక్కులు అంటే పౌరులందరికీ లభించే స్వేచ్ఛలు, హక్కులు, వీటిలో శారీరక, మానసిక సమగ్రత, వివక్ష నుండి రక్షణ, వాక్ స్వాతంత్ర్యం, మత స్వేచ్ఛ, సభ స్వేచ్ఛవంటివి ఉంటాయి. ఈ హక్కులను రాజ్యాంగం లేదా చట్టాలు రక్షిస్తాయి, వ్యక్తులు తమ దేశంలో స్వేచ్ఛగా, గౌరవంగా జీవించడానికి ఇవి అవసరం అని ప్రతి పౌరునికి జీవించే హక్కు, శారీరకంగా సురక్షితంగా ఉండే హక్కు ఉంటుంది. జాతి, మతం, లింగం వంటి ఏ కారణంతోనైనా వివక్ష చూపకుండా రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ రెడ్డి, సూపర్ వైజర్ లక్ష్మి పాల్గొన్నారు.

## స్తంభం, చెట్టు మధ్య ఇరుక్కున్న గేదె

పామూరు, మేజర్న్యూస్: పట్టణంలోని విరాట్నగర్ శివారులో శనివారం అరుదైన ఘటన చోటు చేసుకుంది. కరెంట్ స్తంభం-వేపచెట్టు మధ్య చిన్న గేదె తల ఇరుక్కుపోయి కదలలేని స్థితిలో కనబడింది. చనిపోయిందనుకున్న ఆ గేదెకు బ్లూకోల్ట్స్ సిబ్బంది సకాలంలో ప్రాణదానం చేశారు.బ్లూకోల్ట్స్ హెూంగార్డ్స్ డి.రమణయ్య, కమల్హాసన్ విధుల్లో భాగంగా శివారు ప్రాంతంలో సంచరిస్తూ ఉండగా గేదె చిక్కుకు పోయి ఉన్నట్లు గమనించారు. మొదటగా మృతి చెందినట్లే భావించారు. అయితే నీళ్ల త్రాపగా గేదె చెవులు కదలడంతో బ్రతికే ఉందని గుర్తించారు. వెంటనే సహాయానికి ఎవరూ లేకపోవడంతో తమ శక్తినంతా వినియోగించి గేదెను సురక్షితంగా బయటికి తీశారు. అంతలో ఆ గేదె పరిగెత్తుకుంటూ వెళ్ళి ఐదు అడుగుల లోతైన సైడ్ కాలువలో పడిపోవడం మరో చిక్కుగా మారింది. వాహనదారులను కేకలు వేసినా ఎవరూ వినిపించకపోవడంతో ఇద్దరు హెూంగార్డ్స్ ఒక





చిన్న బెల్ట్ సహాయంతో ప్రాణపణంగా శ్రమించి గేదెను పైకి తీశారు. చివరికి క్షేమంగా బయట పడిన గేదెను చూసి వారు ఎదుర్కొన్న కష్టాన్ని మరిచి సంతోషించారు. ఈ ఘటనను వీక్షించిన స్థానికులు బ్లూకోల్ట్స్ సిబ్బందిని అభినందించారు. సమయ స్ఫూర్తితో వ్యవహరించి మానవత్వాన్ని చాటారు అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రాణాపాయంలో చిక్కుకున్న గేదెను రక్షించి ప్రాణదాతలుగా నిలిచిన రమణయ్య, కమల్హా సన్ల ధైర్యసాహసం ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశమైంది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



టంగుటూరు, మేజర్ న్యూస్: మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామానికి చెందిన గడ్డం శ్రీహరిబాబు టంగుటూరు నుండి తూర్పు నాయుడుపాలెం గ్రామంకు వెళుతూ టంగుటూరులోని టోల్ ప్లాజాకు ముందు ఏపీ ఎస్ఆర్టిసి బస్సు గుద్దటంతో హరిబాబుకు గాయాలైనట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. బలమైన రక్త గాయాలైన హరిబాబును వైద్య చికిత్స నిమిత్తం అంబులెన్స్లో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## జగన్మోహనరెడ్డిని కలిసిన మండల వైసిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహనరెడ్డిని చెన్నైలో స్థిరపడిన మండలానికి చెందిన వైసిపి యువనాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.చెన్నై నగరంలో ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన జగన్మోహనరెడ్డిని మండలంలోని డిజిపేట పంచాయతీ ఒబ్బిరెడ్డిపల్లెకు చెందిన జిల్లా వైయస్ఆర్టీ యుసి అధ్యక్షుడు, ఎంపిటిసి మితికేల గురవయ్య కుమారుడు చెన్నై వైసిపి ఐటి వింగ్ కన్వీనర్ మితికేల వరుణ్ కుమార్, ముండ్లపాడు గ్రామానికి చెందిన పులి రామచంద్రారెడ్డి, మాల్యాద్రి, చంద్రశేఖర్, సిఎస్పురం పట్టణానికి చెందిన యం.శ్రీను(డాన్ శ్రీను)తోట రమేష్, పలువురు



నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీకార్యక్రమాల నిర్వాహణ అదేవిధంగా వైసిపి అభివృద్ధికి చేస్తున్నకృషిని వివరించగా క్షేత్రస్థాయిలో వైసిపిని ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా మరింత బలోపేతం చేయాలని జగన్మోహనరెడ్డి నాయకులకు సూచించారు.



## క్రీడా దుస్తులు పంపిణీ

పామూరు, మేజర్న్యూస్: మండలంలోని కందుల వారిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న మడతల భాస్కర్రెడ్డి తన స్వగ్రామం వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను స్పాన్సర్గా అందించారు. ప్రధానోపాధ్యాయులు నరసరాజు అధ్యక్షతన శనివారం జరిగిన కార్యక్రమంలో భాస్కర్రెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నాను. పిల్లల మానసిక, శారీరక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి. వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహారావు నైపుణ్యాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు సుధాకర్రెడ్డి, నాగశేషులు, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహారావు, ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

కనిగిరి, మేజర్న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు అన్నారు. శనివారం విశాఖపట్నంలో తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా తిరిగి గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు వివరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేయని పథకాలు, వైఫల్యాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ పాలనలో జగనన్న అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెన, కాపు నేస్తం, ఈ బీసీ నేస్తం, ఉచిత పంటల భీమా ,వైయస్సార్ చేయూత, కంటి వెలుగు, వైయస్సార్ పక్క గృహాలు, వైయస్సార్ లా నేస్తం, వైఎస్ఆర్ బీమా, విద్యార్థులకు ఉచితంగా



ట్యాబులు పంపిణీ ఇలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలను కుల మతాలకు రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అమలు చేయడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు తగినన్ని బస్సులు లేక తొక్కిసలాట జరిగి మహిళలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వైసీపీ అధ్యక్షులు కెకె రాజు, వాలంటరీ వింగ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శివరామ కృష్ణ, శశికళ 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్, మహిళా అధ్యక్షురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ ఉత్సవాలు

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల శ్రీ భావపురి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ శివపార్వతుల పుత్రుడు అభయగణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా పూర్వపు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద మూడవరోజు ఉత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. కొండుబట్లవారిపాలెం వాసి చవాకుల శ్రీనివాసరావు కోలాట బృందం ములుకుదురు గ్రామస్తుల కోలాట ప్రదర్శన వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఉత్సవ కమిటీ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు తోటా కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు నర్రా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు తిమ్మిడి శ్రీనివాసరావు, కార్యదర్శి మువ్వా రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, ట్రెజరర్ ఒంగోలు రత్తయ్య, భక్తులు అసోసియేషన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు

బాపట్ల టౌన్, మేజర్న్యూస్: తెలుగు భాష ఉన్నతికి కృషి చేయడంతో పాటుగా తెలుగు జాతి గొప్పదనాన్ని ఖండాంతరాలకు చాటి చెప్పిన బహుభాషా కోవిదుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని శృంగారపురం రామాలయం వీధిలో గల జెంట్స్ పబ్లిక్ స్కూల్ లో తెలుగు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆదెళ్ల విజయ్ కుమార్, ప్రిన్సిపల్ శివ వరప్రసాద్ గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శివ వరప్రసాద్ మాట్లాడుతూ పాలమీగడ కన్నా,చెరుకురసం కన్నా మధురమైనది మన తెలుగుభాష అని,దేశభాష లందు తెలుగులెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు ప్రవచిస్తే, ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా నికోలో డి కాంటీ పేర్కొన్నారని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు వివిధ తెలుగు పద్యాలు చార్టుల ద్వారా ప్రదర్శించి రాగ యుక్తం గా పాడి తెలుగు భాషపై తమ అభిమానాన్ని చాటారు. విద్యార్థులు తెలుగు పండితుల వేషధారణ తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాల యాజమాన్యం వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## అన్న క్యాంటీన్‌కు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

మార్టూరు, మేజర్‌న్యూస్: నిరుపేదల ఆకలి తీర్చేందుకే కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మార్టూరులో అన్న క్యాంటీన్ నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి శనివారం శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల రూపాయలతో అన్న క్యాంటీన్ నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. పేదలకు పట్టడం పెట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అన్ని నియోజకవర్గాలలో క్యాంటీన్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు నాణ్యమైన మంచి భోజనం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లపై వైసీపీ ప్రభుత్వం విషం చిమ్మిందన్నారు. చంద్రన్న పాలనలో పేదలు రాష్ట్రవ్యాప్తంగా మూడు పూటలా సంతోషంగా భోజనం చేస్తున్నారని పేర్కొన్నారు.



## వినాయకచవితి నవరాత్రుల్లో మహేంద్రనాథ్



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు వినాయక చవితి నవరాత్రులలో భాగంగా ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నాలుగవ రోజు శనివారం గణపతి స్వామిని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలో పాల్గొన్న చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పాల్గొన్నారు. అనంతరం స్వామివారి అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ప్రయాణికుల ప్రాంగణం ప్రారంభించిన ముత్యాల బ్రదర్స్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో దివంగత బేరిశ్రీనివాసులురెడ్డి రత్తమ్మ కుమారుడు వెంకటేశ్వరరెడ్డి జ్ఞాపకార్థం బేరివివేకానందరెడ్డి శ్రీమతి సౌఖ్యశ్రీ దంపతులు స్వంతఖర్చుతో నూతనంగా నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణం(బస్ షెల్టర్)ను శనివారం పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి బ్రదర్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బస్సులకోసం వేచిఉండే ప్రయాణీకులకు కూర్చునేందుకు బస్ షెల్టర్ కుటుంబసభ్యుల పేరుమీద నిర్మించడం అభినందనీయమని దాతలు బేరివివేకానందరెడ్డి సౌఖ్యశ్రీ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ సందర్భంగా అయ్యాలూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి సర్పంచుగా పంచాయతీ ప్రజలకు అవసరమైన వసతులను స్వంతఖర్చుతో కల్పించడం సమాజ,ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచినందుకు అభినందనలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, గ్రామపెద్దలు, నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# ఎరువులను ప్రతి రైతుకు సరిపడా అందించాలి





వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఖరీఫ్ సాగులో రైతులందరికీ సరిపడా ఎరువులు అందించే విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు రోశయ్య సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులు, పిఎసిఎస్ అధ్యక్షులతో ఎరువుల పంపిణీ పై సమీక్షా సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో 90 వేల ఎకరాలకు పైగా ఖరీఫ్ లో వరి పైరు సాగు చేయడం జరిగిందన్నారు. అందుకు సరిపడా ఎరువులు అందించే విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రతి రైతుకు ముఖ్యంగా కౌలు రైతులకు ఎరువులు సమృద్ధిగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎరువులు సరఫరా విషయంలో ఉన్నతాధికారులతో మాట్లాడటం జరిగిందని ఆయన వివరించారు.కొందరు అధికారులు పంపించిన చోటికే ఎరువులను పంపిస్తున్నారని, కొన్ని గ్రామాలకు ఎరువులు చేరడం లేదన్నారు. ఎరువులు అందని గ్రామాలకు రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులను ఎరువులు పంపిణీ విషయంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అమృతలూరు మండల వ్యవసాయ అధికారి ప్రైవేట్ షాపులకు ఎరువులు కేటాయింపు చేశారని ప్రైవేట్ షాపులు వారు అధిక రేట్లకు ఎరువుల అమ్ముతున్న ఏ టువంటి చర్యలు తీసుకోలేదని ఫిర్యాదులు రాగా దీనిపై ఎమ్మెల్యే స్పందించి వ్యవసాయ అధికారిని మందలించారు. ప్రైవేటు వ్యాపారులతో కుమ్మక్కై పనిచేసే అధికా రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి, టిడిపి నాయకులు జొన్నగడ్డ విజయ్ బాబు,మైనేని మురళీకృష్ణ,వూసా రాజేష్, తమ్మారెడ్డి శివారెడ్డి,గాజుల వెంకటసుబ్బయ్య,ఐదు మండలాల పిఎసిఎస్ అధ్యక్షులు,ఏడిఏలు,ఐదు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దేశభాషలందు తెలుగు లెస్స






కొమరోలు, మేజర్‌న్యూస్: దేశభాషలందు తెలుగు లెస్సనది అని కరస్పాండెంట్ బి.నారాయణమ్మ శనివారం స్థానిక ఎస్బిఎన్ఆర్ఎమ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సుబ్బారెడ్డి, ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ రేవతిలు గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు భాష ప్రాముఖ్యతను గురించి వక్తలు తెలియజేస్తూ దేశభాషలందు తెలుగు భాష లెస్సనది అని శ్రీకృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదాలో వివరించిన కావ్యాన్ని వివరించి తెలియజేస్తూ, తెలుగు భాష కున్న ప్రాముఖ్యతను, తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది. తెలుగు భాష కోసం గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషిని, ఆయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నా విధానాన్ని గురించి వివరించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ రేవతి ఆధ్వర్యంలో సిబ్బంది విద్యార్థులచే తెలుగు భాష ఉట్టిపడే విధంగా సాంప్రదాయ దుస్తులు, తెలుగు వర్ణమాలలు, తెలుగు ప్రాముఖ్యతను తెలియజేసే బొమ్మల కొలువులు, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహింపచేసి, మాతృభాష అయిన తెలుగు గొప్పతనాన్ని వివరించే రకరకాల కార్యక్రమాల ద్వారా తెలు గు తీయదనాన్ని వివరిస్తూ చూపరులను ఆకట్టుకోవడం జరిగింది. తెలుగు ప్రాముఖ్యతను వివరించడంలో ఆయా రకాల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం జరిగింది. కార్య క్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గడియారం స్థంభం నిర్మాణానికి స్థల పరిశీలన



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రజలు చిరకాల కోరిక గడియార స్థంభం నిర్మాణంను ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి సూచనలతో అతి త్వరలో గడియార స్థంభం సెంటర్‌లోనే నూతనంగా గడియారం స్థంభం నిర్మాణం చేపట్టి ప్రజలకు అంకితం చేస్తామని మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. శనివారం చీరాల గడియారం స్థంభం సెంటర్ లో స్తంభం నిర్మాణానికి స్థలాన్ని ఆయన టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, సర్వేయర్ గోపికృష్ణ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రధాన కూడలిగా ఉన్న గడియార స్తంభం సెంటర్లో గడియార స్తంభం లేకపోవడం బాధాకరం అనే అయితే ప్రజల కోరిక మేరకు నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మద్దలూరు మహేందర్ నాథ్ ఈ పాటకే స్థలాన్ని పరిశీలించారని ఆయన సూచనలతో ఎమ్మెల్యే కొండయ్య సారథ్యంలో నూతనంగా గడియార స్తంభం నిర్మాణం చేపడుతున్నాం అన్నారు. అందుకు సంబంధించిన డిజిటల్ సర్వే నిర్వహించామని సర్వే ప్రతిపాదనలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఆయన ఆలోచనలకు అనుగుణంగా పట్టణ అభివృద్ధిలో భాగంగా గడియార స్తంభం ఏర్పాటుకు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సన్నీ

మార్టూరు, మేజర్‌న్యూస్: నేతాజీ నగర్ వాస్తవ్యులు గొట్టిపాటి నాగరాజు, నవ్యల కుమార్తె చిన్నారి ప్రిన్సీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా శనివారం చిన్నారి పుట్టినరోజు వేడుకకు పర్చూరు నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షుడు గర్నేపూడి రవిచంద్ (సన్నీ), నూకతోటి శామ్యూల్, దొప్పలపూడి నాగార్జున, గొట్టిపాటి సుమన్ బాబు పాల్గొని ప్రిన్సిని ఆశీర్వదించారు.



## కిట్స్ కళాశాల గణేష్ పూజలో అన్నా రాంబాబు దంపతులు

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు గణేశుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న కిట్స్ కళాశాల చైర్మన్, మాజీ గిద్దలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అన్నా రాంబాబు, ధర్మపత్ని అన్నా దుర్గాకుమారి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది, కిట్స్ కుటుంబ సభ్యులకు అన్నదానం నిర్వహించారు.

## వైభవంగా గణపతి నిమజ్జనం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగులపల్లె గ్రామంలో వినాయకచవితి సందర్భంగా నెలకొల్పిన గణేష్ విగ్రహ నిమ్మజ్జనోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుని విగ్రహానికి ప్రత్యేక పూజలుచేసి అనంతరం గణేష్ లడ్డు వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మిరియం లక్ష్మీనారాయణ(బెంగుళూరు) ఒకలక్ష పదివేల రూపాయలు పాటపడి లడ్డు దక్కించుకున్నారు. అదేవిధంగా గణేష్ కలశం వేలంపాట నిర్వహించగా మండల టిడిపి సీనియర్ నాయకులు, మాజీసర్పంచ్ పునుగుపాటి రవికుమార్ పదిహేనువేల రూపాయలకు పాటపాడి కలశం కైవసం చేసుకున్నారు అనంతరం గణేష్ విగ్రహ నిమ్మజ్జనోత్సవం డ్యాన్సులు, డప్పుల శబ్దాలు యువకుల కేరింతల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.

# సంస్కృతి వారసత్వ సంపద గురించి తెలిపిన వెంకటేశ్వర్లు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో గల సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన 90 మంది ఉపాధ్యాయులకు రోల్ ఆఫ్ పప్పెట్రీ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్ శిక్షణా శిబిరం జరుగుతోంది. ఈ శిక్షణ ఈ నెల 27న ప్రారంభమైంది. సెప్టెంబర్ 10 వరకూ కొనసాగుతుంది. ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యం ప్రాథమిక తరగతి బోధనలో పప్పెట్రీ ద్వారా జాయ్ ఫుల్ లెర్నింగ్ జరిగేలా ఉపాధ్యాయులను సంసిద్ధులను చేయడం, విద్యార్థుల్లో జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందించడం. ఈ శిబిరంలో భాగంగా వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ ప్రాంతీయ సాంస్కృతిక ప్రదర్శనలు అందిస్తుండగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉపాధ్యాయ



బృందం ఆధ్యాత్మి జెడ్‌పిహెచ్‌ఎస్ పెద్ద ఊళ్లగళ్లు టీచర్ బేతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మన రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ సంపద గురించిపిపిటి. ప్రదర్శన ఇంకా కోలాటం, ధింసా నృత్యం, జానపదగానం ఇలా అనేక ప్రదర్శనలు చేసి మన రాష్ట్ర గొప్పతనం గురించి ప్రాంతీయ ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఉపాధ్యాయులు అందించిన సాంస్కృతిక ప్రదర్శన విశేషమైన ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రదర్శనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించే కూచిపూడి నృత్యం సంప్రదాయ కథన కళలు అయిన బుర్రకథ, హరికథ లంబాడి నృత్యం కళంకారి కళలు, హస్తకళల ప్రదర్శన ఆంధ్ర సంస్కృతిని ప్రతిబింబించే తెలుగు పాటలు ప్రదర్శనలోని రంగుల హరిత, సంప్రదాయాల లోతు ఇతర రాష్ట్రాల శిక్షణార్థుల ప్రశంసలు అందుకుంది. ఉదయ్‌పూర్‌లో జరుగుతున్న ఈసీసీఆర్‌టి శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు జ్ఞాన మార్పిడి వేదికగా నిలిచి, సృజనాత్మక బోధన పద్ధతులను అభివృద్ధి చేయడంలో 'భిన్నత్వంలో ఏకత్వం' అనే భారతీయ భావనను బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది.

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపికైన మద్దిపాడు వాసి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: శ్రీ వివేకాంద జూనియర్ కళాశాల నందు చరిత్ర అధ్యాపకుడిగా ఉన్న పాటిబండ్ల లాబాను డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా అవార్డు వరించింది. గుంటూ రులోని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గ నైజేషన్, కె.వి.ఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (టీచర్స్ డే) సందర్భంగా జాతీయ ప్రతిభా పురస్కారాలు ప్రకటించనున్నారు. ఈనెల 31వ తేదీన శ్రీ వివేకాంద జూనియర్ కళాశాల నందు చరిత్ర అధ్యాపకుడు లాబానుకి గుంటూరులోని శ్రీవెంకటే శ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డును అందుకో నున్నారు. జాతీయ ప్రతిభా అవార్డుకు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజ మాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందలు తెలిపారు.



## మోటుపల్లి సముద్రతీరానికి కొట్టుకొచ్చిన శ్రీకృష్ణుని విగ్రహం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం మోటుపల్లి గ్రామంలో శనివారం అరుదైన ఘటన చోటుచేసుకుంది.మోటుపల్లి సముద్ర తీరంలో శంకు చక్రాలతో కూడి ముడు అడుగుల శ్రీకృష్ణుని విగ్రహం తీరనికి కొట్టుకు వచ్చింది. వినాయక నిమర్జినాలకు వచ్చిన కోందరు యవకులకు ఈ విగ్రహం కనిపించటంతో స్థానికులు, అధికారులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా సమీప దేవలయ పూజారి సదరు కృష్ణుని విగ్రహా శైలిని పరిశీలించి వందల చరిత్ర కలగివుండి,సముద్ర గర్భంలో కలసిపోయిన విగ్రహం అయి వుంటుదని తెలిపారు. గణపతి నవరాత్రులు సమయంలో సముద్రంలో కొట్టుకువచ్చిన శ్రీకృష్ణుని విగ్రహాన్ని దర్శించుకున్న భక్తులు, స్థానికులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

**పురావస్తుశాఖకు అప్పగింత**

**– తహశీల్దార్ ప్రభాకరరావు**

మోటుపల్లి సముద్రతీరంలో లభ్యమైన శ్రీకృష్ణుని విగ్రహాన్ని చీరాల అర్డిఓ ఆదేశాలతో స్థానిక విఅర్ఓ పి.నాగరాజు రెడ్డి ద్వారా ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం నాగులుప్పలపాడు మండలం నాగులప్పలపాడు మండలం కనపర్తి గ్రామంలోని పురావస్తు శాఖ మ్యూజి యం అధికారులకు స్వాధీనపరచనున్నట్లు తెలిపారు.

## పేస్‌లో సివిల్ ఇంజినీరింగ్ ఏ మల్టీ డిస్పినరీ అప్రోచ్

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించబడిన ఏఐ సీటిఈ స్పాన్సర్ వన్ వీక్ ఆన్లైన్ అటల్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఆన్ ఆర్టిఫిషియల్ ఇంజ నీరింగ్ సివిల్ ఇంజనీరింగ్ ఏ మల్టీ డిస్పినరీ అప్రోచ్ కార్యక్రమం ఈ నెల 18 నుండి 23వ తేది వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా డాక్టర్ కేకే సాంగ్లే ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్ట్రక్చర్ ఇంజనీరింగ్ అండ్ డీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్లానింగ్ ముంబై టాపిక్ ఆన్ ఏఐ అప్లికేషన్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డాక్టర్ ఎస్ శంకర్ ప్రొఫెసర్ ఇన్ డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ ఎన్ఐటి వరంగల్ టాపిక్ ఆన్ ఇన్నోవేటివ్ అప్రోచెస్ టు సస్టైన బుల్ రూరల్ రోడ్ కన్స్ట్రక్షన్ ఇన్ లో ట్రాఫిక్ ఏరియా మిస్టర్ రాజేష్ తలపనేని సీనియర్ టెక్నికల్ మేనేజర్ అండ్ టెక్నికల్ సప్లై ఇంటర్నే షనల్ మస్కట్ టాపిక్ ఆన్ ప్రెస్మిక్ ఎంఈపి సపోర్ట్ ఇన్ మోడ్రన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద నెక్స్ట్, డాక్టర్ సంజయ్ శర్మ ప్రొఫెసర్ ఎన్ఐటిటిఆర్ ఛత్తీస్గడ్ టాపిక్ ఆన్ ఏ రివ్యూ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ బేస్ మెథడ్స్ సచ్యురల్ హెల్త్ మోనిటరింగ్, ఎంఎల్వి ప్రసాద్ ప్రొఫెసర్ ఎన్ఐటి సిల్చేర్ టాపిక్ ఆన్ ఇంటిలిజెంట్ టెక్నిక్స్ ఫర్ ఆప్టిమైజింగ్ మిక్స్ డిజైన్ ఆఫ్ స్పెషల్ కాంక్రీట్ మెటీరియల్ మరియు మిస్టర్ నాగరాజు కొల్లా టెక్నికల్ మేనేజర్ టాపిక్ ఆన్ వాటర్ ప్రూఫ్ ఇన్ అప్లికేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆస్ట్రక్చరల్ కాంక్రీట్ ఎలిమెంట్స్, డాక్టర్ చెరు కూరి నితిన్ రాజా సీని యర్ మేనేజర్ జనరల్ కార్బన్ అడ్వైజరీ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఇన్ హైదరాబాద్ మరియు మిస్టర్ శోభిప్ షహమత్ ఖాన్ డిజైన్ మేనేజర్ కేఇసి ఇంటర్నేషనల్ న్యూఢిల్లీ టాపిక్ ఆన్ ఏఐ డ్రివెన్ డిజైన్ ఎంహె న్సింగ్ ఎఫిషియన్సీ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ రామ ప్రసాద్ రెడ్డి కో ఆర్డినేటర్ ఎం దుర్గా వరప్రసాద్ కళాశాల సెక్ర టరీ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజ నేయులు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బా రావు, సివిల్ బాగా అధిపతి విభాగ అధిపతి డాక్టర్ జి.గణేష్ నాయుడు, విభాగాధిపతులు కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి చేయాలి

**- ఎంఈఓ వీరాంజనేయులు**

పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం ఉపాధ్యాయులు పాటుపడుతూ వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అభివృద్ధి అధికారి జీ వీరాంజనేయులు అన్నారు.పంగులూరు మండలం లోని పంగులూరు, చందలూరు, కొండ మంజూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కాంప్లెక్స్ మీటింగులు జరిగాయి. ఈ మూడు కాంప్లెక్స్ లో జరిగిన మీటింగ్లలో ఉపాధ్యాయులు చర్చల్లో పాల్గొన్నట్లు మండల విద్యాశాఖ అధికారి జి. వీరాంజనేయులు తెలిపారు. ఈ కాంప్లెక్స్ మీటింగ్లలో ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లకు, సబ్జెక్ట్ టీచర్లకు విడివిడిగా మీటింగ్ జరిపినట్లు పంగులూరు కాంప్లెక్స్ చైర్మన్ సోమేపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కాంప్లెక్స్ మీటింగ్లలో గత పదవ తరగతి పరీక్షల్లో వచ్చిన ఫలితాలను గురించి విశ్లేషించారు. ప్రస్తుతం చదువులోవెనుకబడిపోయిన సి, డి గ్రేడ్ల విద్యార్థుల గురించి ఎక్కువగా చర్చలు జరిపినట్లు తెలిపారు. సి,డి గ్రేడ్ల విద్యార్థులు చదువులో ఎందుకు వెనుకబడ్డారని, వారిలో నూతన ఉత్సాహం కల్పించి చదువులో ఏ, బి గ్రేడ్ లతో సమానంగా చదివేటట్లు చేయటానికి గల విధానాలను గురించి చర్చించారు. ఉపాధ్యాయులు సమిష్టి కృషితో పనిచేయాలని, మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అప్రమత్తతతోనే వ్యాధులు దూరం




పొదిలి, మేజర్‌న్యూస్: అప్రమతతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని వైద్యాధికారి శరత్చంద్ర పేర్కొన్నారు. శనివారం మండలంలోని బుచ్చన పాలెం గ్రామంలో జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త గా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వరాలు మరియు లార్వా సర్వే చేశారు. జ్వరాలు బారిన పడిన వారికి రక్త పూతలు సేకరించారు. అనంతరం వైద్యాధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ వర్షా కాలం లో ప్రజలు కొన్ని కొన్ని ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, దోమలు కుట్టకుండా మరియు పుట్టకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలని కోరారు. నగర పంచాయతీ పరిధిలోని ఏరియా లలో అవసరం అయిన ప్రతి చోట ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యమంలో ఎస్ ఈ ఓ కృష్ణ, హెల్త్ సూపర్వైజర్ కె మెరీనా ,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పి హెచ్ సుప్రజ , ఏఎన్ఎంలు విజయ, రాణి,ఆశాలు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక నిమజ్జనం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని దేవాంగపురి పంచాయతీ పరిధిలోనీ13వ వార్డు నందు శ్రీ విగ్నేశ్వర స్వామి ఉత్సవ మహిళా కమిటీ శ్రీమతి సిద్ది సునీత ఆధ్వర్యంలో వినాయక ప్రతిమను ఏర్పాటు చేసి, వేదమంత్రాలతో, భక్తి శ్రద్ధలతో, తీర్ధ ప్రసాదలతో నిర్వహి ంచీనారు. చివరగా శనివారం నాడు వినాయక స్వామి నిమర్జన కార్యక్రమమును ఆట పాటలతో, మేళా తాళలతో గ్రామ పెద్దలు, మహిళా భక్తులతో కన్నుల పండుగగా జరి గింది. ఈ కార్యక్రమం లో మహిళా కమిటీ సభ్యులు వడగ దేవీ, హేచ్చిన భువనేశ్వరి, వడగ రోజా, సీనియర్ టీడీపీ నాయకులు సిద్ది బుచేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా అర్జున్‌నాయక్



పొదిలి, మేజర్ న్యూస్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా కె అర్జున్ నాయక్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అనంతరం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కెఅర్జున్ నాయక్ కు ఎంపీ డీవో శోభన్ బాబు, సూపరీటెండెంట్ శ్రీనివా సులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## నరసింహారావు చిత్రపటానికి నివాళులు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీనివాసరావు తండ్రి తిరుమల శెట్టి నరసింహారావు అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం వారి దిశదినకర్మ కార్యక్రమం ఉప్పుగుండూరు వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు విజయ్ కుమార్, వేమూరు శాసనసభ్యులు నియోజకవర్గం నక్క ఆనంద్ బాబు , బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు . బాపల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు , పాల్గొని నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. వారి వెంట టిడిపి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల లక్ష్మి వరప్రసాద్. (చిన్న), గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## అర్హులందరికి పింఛను నగదు అందజేయాలి

– మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి –



కనిగిరి, మేజర్‌న్యూస్: వికలాంగుల, ఆరోగ్య పింఛన్ల ఉపసంహరాల నోటీసులు జారీ చేయు విషయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పించన్ నగదు అందజేయాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం పురపాలకసంఘం కార్యాలయంలో వార్డు సంక్షేమ, అభివృద్ధి కార్యదర్శుల సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నోటీసులు జారీ చేయు విషయంలో నిర్లక్ష్యత వహించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనర్హుల క్రింద నోటీసులు జారీ అయిన వారిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించాలన్నారు.పింఛన్ల నగదు పంపిణీలో నిర్లక్ష్యత వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. హౌసింగ్ డి.ఈ కోటిరెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరికి పక్కా ఇల్లు కట్టించాలన్నారు. లబ్దిదారుల చేత సెప్టెంబర్ మాసాంతం లోపు పక్కా ఇల్లు దశల నిర్మాణాల ప్రక్రియను పూర్తి చేయించాలని తెలిపారు. అర్హులందరి చేత నూరుశాతం ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో హెూసింగ్ ఎ.ఈ జె.అశోక్, సచివాలయ అడ్మిన్లు, ఏమినిటి సెక్రెటరీ, వార్డు వెల్ఫేర్ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని పూజల్లో కనిగిరి డిఎస్పీ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పరశారభారతి వద్ద ఏర్పాటు చేసిన గణేశుని మండపాన్ని కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి ఎస్సై టి.శ్రీరామ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని అనుగ్రహంతో ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం బ్రాహ్మణ కల్యాణ మండపం చైర్మన్ ధూళిపాళ్ళ వీరభద్రయ్య, సీనియర్ న్యాయవాది మాచవరం సుబ్రహ్మణ్యం డిఎస్పీని ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి భగవద్గీత బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగరాజు మాలకొండేశ్వర రావు, మతుకుమల్లి మనోహర్, భాస్కర్, సంగరాజు సాయి మనోజ్, మారెళ్ల ఉమాకాంత్, పునుగోటి నారాయణ రావు, కొండూరి రామశర్మ, చంద్రశేఖర్, ఆగస్యరాజు హనుమంతరావు, ధూళిపాళ్ళ వివేకానంద, సింగంపల్లి ఫణి కుమార్, సూరపరాజు తులసి, సుజాత, కళ్యాణి ఉషా రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్రీయ విద్యాలయంలో ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలో గల కేంద్రీయ విద్యాలయం, రాజంపల్లి నందు ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలు విద్యాలయం ప్రిన్సిపల్ కర్తార్ సింగ్ గుర్జార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ముఖ్యఅతిథిగా పెద్దారవీడు మండల విద్యాశాఖ అధికారి ప్రగడ శ్రీనివాసులు పాల్గొని పాఠశాల విద్యార్థి సంఘ నాయకులుగా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జీలు తొడిగి సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులు తోటి విద్యార్థులతో మమేకమై అందరి మన్ననలను చూరగొనాలని విద్యార్థి సంఘ నాయకులుగా ఎన్నికైన వారిని బ్లెస్సింగ్స్ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోటరీ ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



పంగులూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రం పంగులూరులోని రోటరీ క్లబ్ వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి 104 మంది హాజరు కాగా, వారిలో 88 మందికి కంటి శుక్లముల ఆపరేషన్లు చేయాలని శంకర్ నేత్రాలయ వైద్యురాలు డాక్టర్ చరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీర నారాయణ, రాయిని రామారావు, క్లబ్ క్యాంప్ చైర్మన్ చిలుకూరు వీరరాఘవయ్య, సభ్యులు తాటిచిన సుబ్బారావు, పేర్ని వీరనారాయణ ,పోలిశెట్టి సీతారామయ్య, ఎస్ కే.కాలేషావలి, బివి రామారావు, గుర్రం ఆంజనేయులు, డాక్టర్ బి.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజల్లో పాల్గొన్న వరికుంట్ల అనిల్



పొదిలి, మేజర్‌న్యూస్: వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఓబులు శెట్టి వారి వీధిలో ఏర్పాటుచేసిన వినా యక విగ్రహం వద్ద శనివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వరికుంట్ల అనిల్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ఏఎంసీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను, బండి నాగరాజు, బండి సురేష్, నారాయణ బండి లక్ష్మీనారాయణ, బండి వెంకటేశ్వర్లు, బండి వెంకటరావు, మలిశెట్టి సందీప్, గుజ్జుల కొండ వెంకటేష్, నీలకంఠ ప్రసాద్, అంకిత మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికలకు వేతనాలు పెంచాలి



పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీలో పనిచేసే గ్రీన్ అంబాసిడర్ల వేతనాలను పెంచాలని కోరుతూ పంగులూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సూపర్నెంట్ టి.రమేష్‌బాబుకు శనివారం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ, చాలా కాలంగా గ్రామ పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్లు పనిచేస్తున్నారని, అయితే వీరు అరకొర జీతాలతో జీవిస్తున్నారని చెప్పారు. నిధుల కొరత పేరుతో వీరికి నెలలు తరబడి జీతాలు ఇవ్వడం లేదని కొన్ని గ్రామపంచాయతీలో 9 ,10 నెలలు కూడా జీతాలు రాని పరిస్థితి ఉందని అన్నారు. అయితే ప్రభుత్వం వీరికి ఓ హెచ్ ఏ క్రింద జీవో నెంబరు 75 ద్వారా 4,000 రూపాయలు వేతనాలు పెంచుతూ జీవో జారీ చేసిందని అన్నారు. పారిశుద్ధ్య పనులు చేసే గ్రీన్ అంబాసిడర్లకు ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం ఈ వేతనాన్ని పెంచిందని చెప్పారు. గ్రామ పంచాయతీల్లో పెరిగిన వేతనానికి అనుగుణంగా జీతాలు ఇవ్వాలని, అందుకు మండల స్థాయి అధికారులుగా సిఫారసు చేయాలని మల్లారెడ్డి కోరారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకుడు రాయిని వినోద్ బాబు, గ్రీన్ అంబాసిడర్లు కే. ఏసోబు, సిహెచ్ హరిబాబు, గుడిపాటి శ్రీను, మేడూరి ముసలయ్య ,పాలపర్తి ఏడుకొండలు పాల్గొన్నారు.




## బాల్య వివాహల అనర్థాలపై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో శనివారం కనిగిరి పట్టణ పరిధిలోని బొగ్గులగొంది ఎస్ టి కాలనిలో బాల్య వివాహాలు, గిరిజన మహిళల్లో ఎర్లి ప్రెగ్నెన్సీ వల్ల జరిగే దుష్పరిణామాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని ఆడ పిల్లకు, 21సంవత్సరాలు నిండని పురుషులకు వివాహాలు చేయరాదన్నారు. అలా చేయడం చట్టప్రకారం నేరమన్నారు. ఆ వయస్సులో వారు శారీరకంగా, మానసికంగా వివాహలకు సిద్ధంగా ఉండరని చదువుకోవడం ముఖ్యమన్నారు. ఈ సదస్సులలో 2006 బాల్యవివాహాల నిషేధ చట్టం గురించి, 18 ఏళ్లలోపు అమ్మాయిలకు, 21 ఏళ్లలోపు అబ్బాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దీనికి శిక్ష ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమతి, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యాముల్ గెర్షోమ్, అర్నూరి తిరుపతయ్య, అంగన్వాడీ టీచర్ అంకమ్మ, ఆశా కార్యకర్త లక్ష్మి స్థానిక ప్రజలు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుద్యం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలోని 5,7,8వ వార్డుల్లో పర్యటించగా వార్డుల్లో అపరిశుభ్రంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఫిర్యాదు చేయగా చైర్మన్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పిలిపించి వెంటనే వార్డులోని పారిశుధ్య సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని లేకుంటే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. పారిశు ధ్యం మెరుగుగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రజా ఆరోగ్యమే మన ముఖ్యదేయమని ఆయన హితవు పలికారు. మున్సిపల్ కార్మికులు గాని సచివాలయం శానిటరీ అధికారులు గానీ ప్రజలు నుండి ఫిర్యాదు రాకుండా చూడాలని అలా వచ్చిన పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. పారిశు ధ్య కార్మికులు, ఉద్యోగులు బాధ్యతయుతగా పనిచేసి ప్రజల నుండి పారిశుధ్యం పట్ల ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ కార్యదర్శిలు నాగలక్ష్మి, మాలకొండయ్య, స్థానిక నాయకులు రహిమాన్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ దిలీప్‌కుమార్‌కు శుభాకాంక్షలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పెద్దారవీడు మండల తహసీల్దారుగా నూతన బాధ్యతలు చేపట్టిన దిలీప్ కుమార్‌ని పెద్దారవీడు గ్రామం టీడీపీ సీనియర్ నాయకులు గొట్టం రామనారాయణ, కూటమి యువ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.



## నేడు ఎంపి మాగుంట ఒంగోలుకు రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 4 గంటలకు నగరంలోని రామ్ నగర్ 2 లైన్‌లోని ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 7గంటలకు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. 07.30కి గాంధి రోడ్డులో గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ తాతప్రసాద్ ఆధ్వర్యంలో, కోర్ట్ సెంటర్‌లో కార్పొరేటర్ తిప్పరమల్లి రవితేజ ఆధ్వర్యంలో, పట్టణంలో పలు ప్రాంతాలలో జరుగు గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొంటారు. రాత్రి 9కి ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. 1వ తేదీన ఉదయం 8గంటలకు ఒంగోలులో కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10కి ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో ఎంపి కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

## సహకార శాఖలో రవిరాజశేఖర్ సేవలు అమోఘం

### ఉద్యోగ విరమణ సభలో గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వినుకొండ రాజారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సహకార శాఖలో రవి రాజశేఖర్ సేవలు అందించిన సేవలు అమోఘమని గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వినుకొండ రాజారావు కొనియారు. శనివారం ఒంగోలు ఎన్టీఆర్ కళాపరిషత్‌లో జరిగిన కో -ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్, సహకార ఆడిట్ అధికారి జి. రవి రాజశేఖర్ ఉద్యోగ విరమణ సభలో ఆయన ప్రసంగించారు. సహకారశాఖలో గొప్ప పనితీరును కనపరిచిన రవి రాజ శేఖర్ పనితీరు ఆధారంగా ఎన్నో అవార్డులు, రివార్డులు పొంది సహకారశాఖకు గర్వకారణం గా నిలిచారని, ఆయన సేవలు ఆదర్శం కావాలని, సహకార శాఖలో రవిరాజశేఖర్ సేవలు అమోఘమని వినుకొండ రాజారావు కొనియాడారు. జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి. ఒంగోలు, నెల్లూరు, తిరుపతి జిల్లాలనుండి పెద్ద ఎత్తున సహకార శాఖ ఉద్యోగులు, బంధువులు, స్నేహితులు పాల్గొని ఘనంగా జి.రవి రాజశేఖర్‌ను సత్కరించారు.

## సచివాలయ ఉద్యోగులకు అండగా ఉంటాం

### శారదా బాలకుటీర సచివాలయంలో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం'లో కిరణ్‌కుమార్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమంలో భాగంగా నగరంలోని శారదా బాలకుటీర సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయం ఉద్యోగుల సమస్యలను పరిష్కరి ంచడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం ముందుంటుందని భరోసాను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు ప్రభాకర్, గోపి, వినయ్, వెంకటేష్, సురేష్, స్వాతి, అబ్బయ్య, అర్చన, మీనా, తిరుపతయ్య, వినయ్, తదితరులు పాల్గొన్నారు.








## నేర నియంత్రణ కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి

### కొనకనమిట్ల, పొదిలి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

పొదిలి, మేజర్‌న్యూస్: నేర నియంత్రణ, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పేర్కొన్నారు. శనివారం ఆయన పొదిలి, కొనకొనమిట్ల పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులపై ప్రత్యేకదృష్టి సారించి త్వరి తగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ లోని లాకప్, ఉమెన్ హెల్ప్ డెస్క్, జి.డి, సిడి ఫైల్స్ మరియు రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్, పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశీలిం చారు. స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో శాంతి భద్రతల గురించి చర్చించి, సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసుస్టేషన్ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాల న్నారు. యూ.ఐ కేసులలో పురోగతి సాధించాలని, పిటి కేసులలో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. ఏకేసులలోనైనా పురోగతి సాధించడం కీలకమని, కేసుల దర్యాప్తు కూడా ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్ మొదలు కొని చార్జ్ షీట్ మరియు కోర్టు డిస్పోసల్ వరకు ప్రతి ఒక ఫైల్‌ను అప్డేట్ చేయాలన్నారు. పిల్లలు మరియు మహిళలపై జరిగే నేరాలు పట్ల అధిక దృష్టి సారించాలన్నారు. కళాశా లలు, పాఠశాలల్లో సదస్సులు నిర్వహించి గుడ్‌టచ్ అండ్ బ్యాట్ టచ్,పోక్సో చట్టాలపై, గంజాయి, మాదకద్రవ్యాలు పర్యవసనాలు, రోడ్డు ప్రమాదాలు మరియు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, బాధల్లో వచ్చిన వారికి భరోసా కల్గించాలన్నారు. పెట్రోలింగ్ నిర్వ హిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని, బీట్లు తిరిగే సమయంలో చెడునడత హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలన్నారు. సిబ్బందికి కేటాయిం చిన ప్రాంతాలు,గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. అసాంఘిక కార్యకపాలపై,పేకాట, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. అనంతరం పొదిలి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన వినాయకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, పోలీస్ సిబ్బంది మరియు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కొద్దిసేపు పిల్లలతో ముచ్చటించి, బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన వెంట దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పొదిలి సిఐ వెంకటేశ్వరరావు, పొదిలి, కొనకనమిట్ల ఎస్సైలు వి.వేమనప్రభాకర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## మహిళల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

### టిడిపి నియోజకవర్గం అధికార ప్రతినిధి మహేంద్రనాథ్




చీరాల, మేజర్‌న్యూస్: మహిళల అభివృద్ధికి వారికి సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం అన్నివేళలా ముందుండి వారిని ఆదుకుంటుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్ర నాథ్ అన్నారు. చీరాల పట్టణంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్, స్త్రీ శక్తి పథకం విజయోత్సవ ర్యాలీ శనివారం ఘనంగా జరిగింది. మున్సిపల్ కార్యాలయం నుండి గడియార స్తంభం వరకు ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటాలు ఆడుతూ పథకం విజయాన్ని హర్షించారు.ఈ సందర్భంగా చీరాల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ మహిళలతో, మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు లతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గడియార స్తంభం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.వారు మాట్లాడుతూ తెలుగుదేశం,జనసేన కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలోనే ఎన్నికల హామీలను అమలు చేస్తూ, ప్రజల విశ్వాసానికి తగ్గ ప్రతిఫలం ఇస్తోందన్నారు. ఈ నెల 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం తక్షణ ఫలితాలు ఇస్తోందని గణాంకాలు చెబుతున్నాయని కేవలం మొదటి వారంలోనే ఆర్టీసీ బస్సులలో కోటి 4 లక్షలకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణించగా, వారికి ఏకంగా రూ.41.22 కోట్లు ఆదా అయినట్లు అధికారిక సమాచారం అన్నారు. మహిళల ఆర్థిక భారం తగ్గిస్తూ, వారికి స్వావలంబన, సాధికారత దిశగా ముందడుగు వేయడమే ఈ పథక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అన్న దృఢ నమ్మకంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు సూపర్ హిట్ అవుతున్నాయని నేతలు చెప్పారు. స్త్రీ శక్తి పథకంతో పాటు సూపర్ సిక్స్ కింద ప్రవేశపెట్టిన మిగతా కార్యక్రమాలు కూడా సమాజంలోని ప్రతి మహిళ జీవితంలో మార్పు తీసుకొస్తున్నాయని వారు అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో చీరాల నియోజకవర్గ మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, స్వాతి, లలిత,పెద్ద సంఖ్యలో మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ ధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి వసంతలక్ష్మి



పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి పట్టణంలో గతంలో అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు శనివారం ముఖ్య మంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ స్వర్ణ గీత, మాదాలవారిపాలెం సొసైటీ చైర్మన్ ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పోల్లా నరసింహారావు, ఏఎంసీ డైరెక్టర్లు రోళ్ళ శ్రీను, సోమిశెట్టి శ్రీదేవి, షేక్ షహనాజ్ బేగం, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, మాజీ ఎంపిటిసి గాలి ముట్టి నరసింహారావు, మాజీ టీఎస్ఎఫ్ కార్యదర్శి మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు పోపూరి నరేష్‌బాబు, విద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు,అల్లా బకాష్, టెంట్ హౌస్ రాము, సరైనోడు, మహిళా నాయకులు షేక్ మెహరున్నిసా బేగం పాల్గొన్నారు.